VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376

Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 328] విజయవాడ • 13-2-1965 శనివారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	పేజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8.50
ఒక మాసం	2:65	2 90

అశోకా శాండల్ వుడ్
ఫేస్ - టాల్కం - ఆల్ పర్పస్ పౌడర్లు
ఉత్తమమైన మైసూరుచందనముతో తయారుచేయబడినవి. వీటిని వుపయోగించిన, దినమంతయూ దేహమును చలగా నుంచి, వేసవి తాపం తెలియనివ్వదు ముఖ్యంగా మొటిమలు, చెమటగుల్లలు, వగైరా చర్మవ్యాధులను ఉపశమింపచేయును.
విజయా కెమికల్స్,
మద్రాసు-7

హిందీవ్యతిరేక ఆందోళన వాయిదాకు నిర్ణయం

తమిళనాడు విద్యార్థుల కార్యాచరణ సంఘ కార్యవర్గ తీర్మానం

అరెస్టయిన వారందరినీ విడుదల చేయ వలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 12

హిందీ వ్యతిరేక ఆందోళనోద్యమాన్ని నేటితో వాయిదా వేస్తూ తమిళనాడు విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన సమితి కార్యవర్గ నేటి ఉదయం తీర్మానించింది.

మద్రాసు నగరంలో నేడు జరిగిన సంపూర్ణ హర్తాళ్ తో లోగడ ప్రకటించిన అన్ని కార్యక్రమాలు సమాప్తానికి వచ్చినవని ఈ తీర్మానంలో తెలియజేశారు.

రాష్ట్రంలోని విద్యార్థులందరూ ఆందోళన కార్యక్రమాలను శాంతిపూర్వకంగా కొనసాగించవలసిందిగా తమ తీర్మానంలో కోరారు.

మద్రాసురాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళనను ఈ విద్యార్థుల సమితి ఆరంభించింది.

కాలా పరిణామాలు, వ్యతిరేక, క్రమముల రాజీనామాలు, తమ పదవులకు రాజీనామాలు ఇచ్చి తమ పూర్తి సహకారం ఇస్తామని కేంద్రమంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, అలగేశన్‌లు చేసిన ప్రకటనవల్ల ఏర్పడిన ఆకస్మికమైన సంతృప్తికరమైన పరిణామాలు, వీటన్నిటిదృష్ట్యా తమనిర్ణయం చేసినట్లు విద్యార్థులు తమ తమ తీర్మానంలో పేర్కొన్నారు.

తమిళనాడు విద్యార్థులందరూ హిందీ వ్యతిరేక ఆందోళన సమితి కార్యవర్గం కొద్ది రోజులలో సమావేశమవుతుందనీ, ఏ స్థలము ఎక్కడ సమావేశమయ్యేదీతదుపరి ప్రకటిస్తామనీ తెలియజేశారు.

ఈ ఆందోళన సందర్భంలో అరెస్టు చేయబడిన వారినందరినీ వెంటనే, తక్షణం విడుదల చేయవలసిందిగా తమ తీర్మానంలో కోరారు.

సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

మద్రాసు రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సాగిస్తున్న విద్యార్థులు, తదితరులు, తమ ఆందోళనను విరమించాలని కేంద్ర ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం నేడు విజ్ఞప్తి చేశారు.

హిందీ భాషేతర రాష్ట్రాల ప్రజల సంతృప్తి కలిగే సూత్రాన్ని రూపొందించడానికి ఇతర నాయకులతో కలిసి తాను కృషి చేస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు.

ఇందిరాగాంధి మద్రాసు పయనం

పరిపాలనాశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేటి మంత్రివర్గ సమావేశానికి హాజరయారు. కొద్దిసేపు మాత్రమే సమావేశంలో పాల్గొని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకామరాజ్‌ను కలుసుకొని సంప్రతింపులు జరపడానికిగాను మద్రాసుకు విమానంలో బయలుదేరారు.

మంత్రివర్గ సమావేశములో పాల్గొనుటకు వెళ్ళేముందు శ్రీమతి ఇందిరాగాంధీ భాషాపరమైన సమస్యపై తన మంత్రివదనికి రాజీనామా చేసిన శ్రీ వి. సుబ్రహ్మణ్యాన్ని కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, వి. సుబ్రహ్మణ్యముల మధ్య నేటి మధ్యాహ్నం తరవాత ఎట్టి సమావేశం గాని జరగలేదు.

అయితే, కొందరు కేంద్ర మంత్రులు శ్రీ వై. బి. చవన్, శ్రీ మహావీర త్యాగి, శ్రీ వి. సుబ్రహ్మణ్యం నివాస భవనానికి వెళ్ళి వారిని కలుసుకొన్నారు.

కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య కూడా నేటి ఉదయం శేఖర వెంటనే మద్రాసుకు బయలుదేరారు.

హిందీ వ్యతిరేక ఆందోళన పలితంగా దక్షిణదేశంలో జరుగుతున్న సంఘటనలను పరిశీలించటానికిగాను ప్రతిదినం కొద్దిసేపు కేంద్ర మంత్రివర్గం సమావేశం కాగలదని తెలుస్తున్నది.

సోమనూరు రైల్వే స్టేషన్ భస్మీపటలం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 11

కోయంబత్తూరుకు 80 మైళ్ళ దూరంలోని సోమనూర్ రైల్వే స్టేషన్ నేటి సాయంత్రం హిందీ వ్యతిరేక ప్రదర్శకులు దాడిచేసి, దోచుకొని తగులబెట్టారని ఒక వార్త తెల్పుతున్నది. కొలీన్‌హాము పూర్తిగా తగులబడి తరలి వచ్చాయి

ఆచార్య వినోబా నిరాహారదీక్ష

పీనార్ ఆశ్రమం (వార్ధా) ఫిబ్రవరి 12

భాషా సమస్యపై మద్రాసు రాష్ట్రంలో చెలరేగుతున్న దౌర్జన్య కాండకు వ్యతిరేకంగా కాలపరిమితి లేకుండా నేడు నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఆశ్రమం ఎదురుగా పీనార్‌నది ఒడ్డున మైదానంలో జరిగిన సర్వోదయ మేలాలో శ్రీ వినోబా తన నిర్ణయాన్ని ప్రకటించారు.

మేలాలో ప్రవచనం అనంతరం ఆశ్రమానికి తిరిగివచ్చిన తరువాత ఆయన మందు తీసుకోవడానికి నిరాకరించారు. ఇక మంచినీరు మాత్రమే తీసుకుంటానని ఆయన అన్నారు.

కొన్ని నెలలుగా ఆయన ఆరోగ్యం సరిగా లేదు ఆయనకువైద్యంచేస్తున్న డాక్టర్లువినోబా తన్వక మందులు తీసుకోవాలనీ, పూర్తి విశ్రాంతి తీసుకోవాలనీ సలహాఇచ్చారు.

ఊరిలో గాంధీ విగ్రహం గల్లంతు

ఉదకమండలం, ఫిబ్రవరి 11

ఉదకమండలం (ఊటీ)లో ఒకచోట నుంచివరలోకొన్నిబుధవారం ప్రతిష్ఠించిన గాంధీ విగ్రహం మాయమయింది. ప్రస్తుతం సాగుతున్న హిందీ వ్యతిరేక ఉద్యమం పందర్భంలోనే ప్రదర్శకులు ఈ అపచారానికి పూనుకొని ఉంటారనుకొని పోలీసు అధికారులు, కొంతమంది ప్రదర్శకులను ప్రశ్నించారు. కాని ఇప్పటి వరకు ఈ విషయం తమకేమీ తెలియదనీ, అది మరెవరో చేసిన పనయి ఉంటుందనీ జవాబు చెప్పారు.

బెంగుళూరులో బాష్పవాయు ప్రయోగం

బెంగుళూరు ఫిబ్రవరి 11

బెంగుళూరులో హిందీ వ్యతిరేక ప్రదర్శనలు పౌరనివాస ప్రాంతాలలో రెండు చోట్ల రాళ్ళు రువ్వుతుండగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగం జరిపారు.

టాస్కరు టౌన్ ప్రాంతంలో 2 వేల మంది ప్రదర్శకులను చెదరగొట్టడానికి 8 బాష్పవాయువు తూటాలను ప్రేల్చారు దీనికి ఒక మైలుదూరంలో మరొక హైస్కూలు ముందు ప్రదర్శనలు జరుపుతున్న సుమారు 2 వేలమంది ప్రదర్శకులను చెదరగొట్టడానికి కూడా పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు.

సుబ్రహ్మణ్యం అలగేశన్లరాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

భాషా సమస్యపై విభేదాలు కారణంగా కేంద్ర మంత్రివర్గం నుంచి ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, పెట్రోలియమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ అలగేశన్ లిద్దరు నేడు రాజీనామా లిచ్చారు.

వీరిద్దరు తమ రాజీనామా పత్రాలను ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి అందజేశారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేటి రాత్రి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని, చర్చలు పాల్గొన్నారు.

నేడు మంత్రివర్గ సమావేశం ముగియగానే, శ్రీ సుబ్రహ్మణ్యం తనరాజీనామాలేఖను ప్రధాని శాస్త్రికి పంపించారు.

ప్రధాని శాస్త్రి రేడియో ప్రసంగం విన్న తరువాత శ్రీ అలగేశన్ తన రాజీనామా లేఖను ప్రధాన మంత్రికి అందజేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం వద్దనుంచి రాజీనామా లేఖ తనకు చేరగానే, ప్రధాని శాస్త్రి కేంద్ర ఆహార మంత్రితో టెలిఫోన్‌లో మాట్లాడారు

తరువాత కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుసుకొని చర్చించారు అనంతరం శ్రీ నందా శ్రీ శాస్త్రి దగ్గరకు వెళ్లారు

కేంద్ర ఆహార మంత్రి రాజీనామా లేఖ తలవని తలంపుగా వచ్చి పడినదని ప్రధాని శాస్త్రి పత్రికా విలేకరులకు తెలియ జేశారు

రేపు శ్రీ శాస్త్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో సమావేశమై సమస్యపై చర్చిస్తారు.

పరిస్థితిని పరిశీలించేందుకు కేంద్ర మంత్రివర్గ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 12

దక్షిణదేశంలో హిందీ వ్యతిరేకోద్యమం కారణంగా ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించటానికిగాను కేంద్ర మంత్రివర్గం నేడిచ్చట అత్యవసరంగా సమావేశమైంది.

భారతప్రభుత్వ భాషావిధానంపై అభిప్రాయ భేదం కారణంగా ఎన్నరాత్రి తన మంత్రి పదవికి రాజీనామా చేసిన ఆహారాశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేటి సమావేశానికి హాజరు కాలేదు

శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామాపై మంత్రివర్గం నేటి సమావేశంలో ముఖ్యంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ సుబ్రహ్మణ్యం తన మద్రాసు ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు. అనగా ఆయన ఈ రాత్రే మద్రాసుకు బయలుదేరవలసి వున్నది.

ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి హాజరుకాలేదు. ఆయన మద్రాసు వెళ్ళారు."

కేంద్ర మంత్రివర్గం నుంచి శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, అలగేశన్ లిద్దరు రాజీనామా యిచ్చిన మాట నిజమేనని ప్రధాని శాస్త్రి నేటి రాత్రి ధ్రువీకరించారు.

'మంత్రివర్గంలో వుండ వలసిందిగా శ్రీ సుబ్రమణ్యానికి నచ్చజెప్పడానికి నేను ప్రయత్నిస్తాను. అయితే అంతా ఆయనస్థితినే ఆధారపడి వుంటుంది' అని ఆయన అన్నారు.

మద్రాస్నుంచో కర్ఫ్యూ అమలుకు యోచన

మద్రాసు ఫిబ్రవరి 11

12 వ తేదీ సాయంత్రంలోగా పరిస్థితులు అదుపులోనికి రాకపోతే మద్రాసునగరంలో కర్ఫ్యూ విధించే సమస్యను పరిశీలిస్తామని పోలీసు కమిషనరు శ్రీ సింగారవేలు నేడు ప్రకటించారు ఇది ప్రాథమిక హెచ్చరికగా తీసుకోవలసిందనీ తుది హెచ్చరిక రేడియోద్వారా ప్రకటిస్తామనీ ఆయన తెలియజేశారు.

కాలేజీలు, స్కూళ్లు మూసి వేయడంవలన ఈ ఆందోళన దుండగుల చేతుల్లోకి పోతుందని సింగార వేలు అన్నారు.

ఒక తమిళ దినపత్రిక శీర్షికలో ప్రజల రక్షణకు, శాంతి శ్రేయస్సుల రక్షణకు భంగకరంగాను, యువకులను రెచ్చగొట్టేవిగాను ఉండటం వలన ఆ దినపత్రిక మేనేజిమెంటును తీవ్రంగా హెచ్చరించడమైనదని తెలిపారు.

ప్రదర్శకులు అదుపులోకి రాకపోతే కాల్పులు కాల్పడానికి వెనుదీయవద్దని పోలీసులను హెచ్చరించడమైనదన్నారు.

మద్రాసు నగరంలో సుమారు 100 లారీలపై పోలీసులు గస్తీ తిరుగుతున్నారని సింగార వేలు తెలిపారు.

ఈ ఏర్పాటులూకూడా పరిస్థితులను అదుపులోనికి తీసుకొని రాకపోతే 12 వ తేదీ సాయంత్రంనుండి కర్ఫ్యూ విధించే విషయం పరిశీలించబడుతుందన్నారు

కర్ఫ్యూ విధించేటప్పుడు సాధారణంగా పోలీసులు తగినంత కాంపౌండరు తీసుకుని హెచ్చరిస్తారు కాని ఇప్పుడు ఆ విధంగా వీలు కాదన్నారు.

నగరంలో పరిస్థితి

మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు రావలసిన రైళ్ళన్నీ అనేక గంటలు ఆలస్యంగా వస్తున్నాయి దక్షిణంనుండి ఎగ్మూరుకు రావలసిన 7 రైళ్ళకు ఒక మదురై పాసెంజర్ మాత్రమే వచ్చింది.

నగరంలో ఎంక్వైరీ కౌంటర్లు మూసివేశారు అనేకప్రాంతాలలో విద్యార్థులచే అపుజేయబడి నాయి. ఇంజనీర్లు వీరు నల్లజండాలు కట్టారు హిందీవ్యతిరేక నినాదాలు వ్రాశారు. పోలీసులు కేవలం ప్రేక్షకులుగా మాత్రమే నిలబడ్డారు.

పేపియర్ పార్కువద్దకుచేరి అక్కడ నుండి ఎగ్మూరు స్టేషన్‌కువెళ్ళ ప్రయత్నించిన 30 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. పావులను మూసివేయక పోతే అల్లర్లు, లూటీలు జరుగుతాయని వీరు బెదిరించినట్లు పోలీసులు చెబుతున్నారు ఎక్కువ మంది దుకాణదారులు తమ పావులను మూసివేశారు.

మీనంబాక్కమ్ విమానాశ్రయం వద్ద పెద్ద యెత్తున పోలీసు కాపలా పెట్టారు.

అనేక వందలమంది విద్యార్థుల నిర్బంధం

అనేక వందలమంది కాలేజీ, హైస్కూలు విద్యార్థులను వీరి క్రూరవాళ్లను పోలీసులనెడు విర్బంధంలోకి తీసుకొన్నారు. తల్లి దండ్రులు కాని, బాధ్యులుకాని వచ్చి అడిగితేనేకాని వీరిని విడుదల చేసేదిలేదని పోలీసు అధికారులు అంటున్నారు.

మద్రాసు సెంట్రల్ స్టేషన్ నుండి రైళ్లన్నీ మూసివేయడం జరుగుతుందని సుప్రింటెండెంటు నిలివివేశారు. మొదటి తరగతి పెట్టెలు సమర్పంగా చేరు

అనేక రైళ్లను అధికారులు రద్దుచేశారు.

కాల్పుల్లో 11 మంది మరణం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 12

కోయంబత్తూరుకు 30 మైళ్ల దూరంలోవున్న పొల్లాచీలో నేటిమధ్యాహ్నం మళ్ళీకాల్పులు జరిపారనీ, ఇందుమూలంగా కనీసం పదిమందైనా చనిపోయారని ఇక్కడికి వార్త అందింది, జిల్లాకలెక్టరు, డిప్యూటీ ఇన్స్పెక్టరు జనరల్ అక్కడికి హుటాహుటిగా బయలుదేరి వెళ్ళారు

కోయంబత్తూరు జిల్లాలో చేనేత పారిశ్రామిక కేంద్రమయిన చెన్నిమలైలో కూడా కాల్పులు జరిగాయి [illegible] మరొకరికి గాయాలు తగిలాయి.

తాజా వార్తలు

కోయంబత్తూరుకు 55 మైళ్ల దూరంలో వున్న పెరియనూరై టి. వి. కాలిపోరియంవద్ద అరాచక కార్యంకు పూనుకొన్న మూకపై పోలీసులు కాల్పులు జరిపారు.

• • •

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ కేరళలో తన ఎన్నికల పర్యటనను రద్దు చేసుకొని మద్రాసుకు వచ్చారు. తాను మద్రాసు నగరంలోనే కొన్నాళ్ళపాటు ఉండగలనని ఆయన అన్నారు.

• • •

నెహ్రూ వాగ్దానాలను రద్దుబద్దం చేయడానికి ఎట్టి అనేవణా పూండరాదని శ్రీ జమ్నాదాస్ ద్వారకాదాస్ (మాజీ యం. పి.) నేడు బొంబాయిలో ఒక ప్రకటనచేశారు.

పెకింగ్ ప్రదర్శన

పెకింగ్, ఫిబ్రవరి 11

"ఉత్తర వియత్నామ్‌నుండివైదొలగండి" అని 10 లక్షల మంది చైనీయులు నేడిక్కడ జరిపిన అమెరికా వ్యతిరేక ప్రదర్శనకు మావోసెటుంగ్, చౌ ఎన్ లై నాయకత్వం వహించారు.

ఉత్తర వియత్నాం కేంద్రాలమీద 150 అమెరికా విమానాలదాడి

యుద్ధవిస్తరణకై కాలుదువ్వుతున్న అమెరికా ఘాతుక కృత్యం

వియత్నాంగ్ గెరిల్లాలదాడులకు ప్రతీకారమని ప్రగల్భాలు

సైగాన్, ఫిబ్రవరి 11

ఉత్తరవియత్నామ్‌లోని సైనిక కేంద్రాలమీద 128 అమెరికన్ విమానాలూ 28 దక్షిణవియత్నాం విమానాలూ నేడు రెండుమార్లు దాడి చేశాయనీ వానిలో మూడు అమెరికన్ నౌకాశ్రయ విమానాలు కూలిపోయాయనీ అమెరికన్ మిలిటరీ అధికారి ఒకరు ప్రకటించారు.

దక్షిణ చైనా సముద్రంలో వున్న మూడు విమానవాహక నౌకలమీద వున్న విమానాలు నూటికి పై గాలియుద్ధరీతి ఉత్తరదక్షిణవియత్నామ్ విభజన రేఖకు ఉత్తరాన 180 మైళ్ళ దూరంలోని దాన్ నాంహోయ్ పై నికటారకాలపై దాడిచేశాయి. ఈ దాడి ఇండియా కాలమానం ప్రకారం 12 గంటలకు జరిగింది.

రెండోదాడిలో 28 అమెరికను విమానాలూ, మరో అన్ని దక్షిణ వియత్నామ్ విమానాలూ విభజన రేఖ సమీపంలోని దాన్‌రీపై దాడి చేశాయి. మొదటిదాడిజరిగిన మరో గంటన్నర తరువాత ఇది జరిగింది

మబ్బుగావుండి దిగువలో ఎగురుతూండడం చేత మొదటిదాడిలో మూడు అమెరికన్ విమానాలు కూలిపోయాయని రెండవదాడిలో ఒక్క విమానమూ నష్టపడలేదనీ అమెరికను అధికారులు ప్రకటన.

మొదటి దాడిలో పాల్గొన్న విమానాలు వాహక నౌకలమీదనుంచి వచ్చినవనీ, రెండో మాడు వచ్చినవి దానాంగ్‌లోని కేంద్రంనుంచి వచ్చాయనీ చెప్పారు. దానాంగ్ సైగాన్‌కు ఈశాన్యంగా 57 మైళ్ళలో వుంది. ఇక్కడనే అమెరికన్లు తమ విమాన విధ్వంసక రాకెట్లను నెలకొల్పారు.

ఈ దాడులను గురించి అమెరికను, దక్షిణ వియత్నాం ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రకటన చేశాయి.

'దక్షిణ వియత్నాంలోని కేంద్రాలమీద, ద. వియత్నాం ప్రభుత్వం అమెరికను సలహాదారులమీద, వియత్నాం ప్రజల మీద నూ కమ్యూనిస్టు వియత్నాంగులు హనోయ్ ప్రభుత్వపు సలహా-సహాయాలతో ఫిబ్రవరి 8 వ తేదీనుండీ వరుసగా అక్రమణ చర్యలు పొగిస్తున్నారు"

దానాగ్‌నుంచి బయలుదేరిన 20 అమెరికను విమానాలు దాన్‌రీపై ముందు వెళ్ళి విమాన విధ్వంసక పరికరాలను ధ్వంసంచేశాయనీ, తర్వాత ద వియత్నాం విమానాలు వెళ్ళి సైనిక లక్ష్యాలను ధ్వంసంచేశాయనీ ప్రకటించబడింది.

పంజాబ్‌లో టింబోర్‌వద్ద హిందూస్తాన్ పరికరాల ఫ్యాక్టరీకి పంజాబ్ ముఖ్యమంత్రి నేడు శంకుస్థాపనం చేశారు.

ఏడు అమెరికను విమానాలు ధ్వంసం ఉత్తర వియత్నాం అధికారుల ప్రకటన

హనోయ్, ఫిబ్రవరి 11

తమ ప్రాంతంమీద దాడిచేసిన అమెరికను విమానాలు ఏడింటిని తమ విమాన విధ్వంసక శతఘ్నులు నేలకూల్చాయనీ, రాబర్ట్ హెచ్ షూమాకర్ అనే పైలట్‌ను పట్టుకున్నామనీ ఉత్తర వియత్నామ్ పై న్యాయాధికారుడు ప్రకటించారు.

అమెరికనులు మూడు విమానాలే పోయాయనీ, వానికి సంబంధించిన ఇద్దరు పై అట్టు రక్షింపబడ్డారనీ, మూడవవాడు రాబర్ట్ హెచ్ షూమాకర్ అని తెలియడంలేదనీ ప్రకటించారు

"సాంబమూర్తిని విడుదల చేయాలి" రాజబహదూర్ గౌడ్ అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 11

దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చేయబడిన కమ్యూనిస్టు నాయకుడు, శ్రీ సాంబమూర్తి ఇద్దరు కుమార్తెలు అస్వస్థత కారణంగా ఒక వారం రోజులలోనే చనిపోయారు. మూడవ కుమార్తెకూడా అస్వస్థతగా వున్నది. కనీసం జాలినుమీదనయినా వెంటనే ఆయనను విడుదల చేయాలని హైదరాబాద్ పట్టణ కమ్యూనిస్టు కార్యకర్త డా॥ రాజబహదూర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరుతూ ఒక ప్రకటన చేశారు.

ఆయన ఈ విషయంమీద కార్యకర్తల తరపున ముఖ్యమంత్రికి ఒక లేఖ గూడా వ్రాశారు.

మద్రాసు రాష్ట్రంలో

అరాచక చర్యలుగా మారుతున్న హిందీవ్యతిరేక ఆందోళన

తమిళనాడు అంతటా ప్రదర్శకులచే పెద్దఎత్తున రైల్వే, తంతి, తపాలా తదితర ప్రభుత్వఆస్తుల విధ్వంసం: రైళ్లరాకపోకలు బంద్

మద్రాసు, ఫిబ్రవరి 11

మద్రాసురాష్ట్రంలో ప్రారంభమైన హిందీ వ్యతిరేక ఆందోళనోద్యమం క్రమంగా అరాచక చర్యలుగా మారిపోతూంది, విద్యార్థి నాయకత్వం ప్రదర్శకుల చేతులలోనుండి దుండగుల చేతుల్లోకి శీఘ్రగతిని పోతూంది పెద్దమొత్తున రైల్వే తంతి, తపాలా తదితర ఆస్తుల విధ్వంసం సాగుతోంది రైళ్ళ రాకపోకలు నిల్చిపోతున్నాయి.

కర్మదాయ్ స్టేషన్‌లో

కోయంబత్తూరు నుండి మెట్టుపాలయం వెళ్ళే గూడ్సుబండికి తగిలించిన రెండు ప్రయాణీకుల పెట్టెలను కర్మదాయ్ స్టేషన్‌లో ప్రదర్శకులు తగులబెట్టారు.

పెంకాసి - కడయనలూడు మధ్య ప్రదర్శకులు పట్టాలను పీకివేశారు. తిరువనంతపురం నుండి మద్రాసు వచ్చే రైలును అధికారులు సెన్‌కోటకు మరలించారు.

తంజాపూరు, పుదుచ్చేరి

తంజావూరు పుదుచ్చేరీలలో రైల్వే లాస్టికి నివారక నష్టం కల్గజేశారు.

రైళ్ళపై హిందీలో వ్రాసిన బోర్డులను తీసివేయడానికి ప్రదర్శకులు రైళ్ళను ఆపజేస్తున్నారు.

అనేక సందర్భాలలో ప్రయాణీకులను రైళ్ళనుండి దింపివేయడం వలన నిత్యయాణ

(మిగతా 8 వ పేజీలో)

నెహ్రూవాగ్దానాలను 'అమలుజరుపుతాం'

ప్రధాని శాస్త్రి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

హిందీని అధికారభాషగా అమలుచేసే విషయంలో హిందీ భాషేతర ప్రజలకు జవహరులాల్ నెహ్రూ యిచ్చిన హామీలకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి వాటిని అమలు జరపగలదని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేటిరాత్రి ప్రజల నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ ప్రకటించారు

నెహ్రూ యిచ్చిన హామీలకు ఎట్టి షరతులుగాని, మినహాయింపులు గాని లేకుండా వాటిని చిత్తశుద్ధితో గౌరవించి పాటించగలమని అన్నారు

హిందీ వ్యతిరేకోద్యమం కారణంగా మద్రాసురాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలవల్ల ప్రధాని శ్రీ శాస్త్రి తనగాఢ విచారాన్ని, దారుణ వ్యక్తం చేస్తూ ప్రస్తుత ఆందోళనను విరమించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అధికార భాషా సమస్య విషయంలో వున్న అపోహలను, భయాలను తొలగించటానికి లోపాలు ఏవైనా వున్నట్లయితే వాటిగురించి చిత్తశుద్ధితో ఆలోచించటానికి జరిపేందుకు తాను,తన సహచరులు సంసిద్ధంగా వున్నామని శ్రీ శాస్త్రి చెప్పారు.

హిందీ భాషేతర రాష్ట్రాలలో హిందీని బలవంతంగా అమలు చేయటం జరగదని అన్నారు.

హిందీ భాషేతర ప్రజలు ఇంగ్లీషు విని యోగాన్ని ఎంతకాలం కొనసాగించాలని భావిస్తారో అంతకాలం ఆక్కడ ఇంగ్లీషు వినియోగించబడగలదని అన్నారు.

ప్రతి రాష్ట్రం కూడా తన వ్యవహారాలను ప్రాంతీయ భాషలోగాని, ఇంగ్లీషులోగాని కొనసాగించుకొనటానికి పూర్తి స్వేచ్ఛ కలిగివు దని శ్రీ శాస్త్రి తెలిపారు.

రాష్ట్రాల మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరుగుతాయని అలా జరగని పనులూలో ఇంగ్లీషు నకలు జత చేయబడి వసింద బడుతుందని చెప్పారు.

ఈ నిరయాన్ని వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏకగ్రీవంగా చేసిందని తెలిపారు

కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వాలు గాని, ప్రజలుగాని జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు

(మిగతా 8 వ పేజీలో)

విశాలాంధ్ర

చేనేత పరిశ్రమకు వినాశకరమైన విధానం

చేనేత పరిశ్రమలో పవర్ మగ్గాలను ప్రవేశపెట్టాలన్న అశోక మెహతా కమిటీ సిఫార్సులను వ్యతిరేకిస్తూ ఈ నెల 8న విజయవాడలో జరిగిన ఆంధ్ర చేనేత సహకార సంఘ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అశోక మెహతా కమిటి నివేదికనుబట్టి ప్రభుత్వం ఏర్పరచుకొన్న విధానాన్నిబట్టిచూస్తే దేశంలో, నాల్గవ ప్రణాళికాంతానికి అసలు చేనేత పరిశ్రమ అనేది మిగలదనే భయం ఈ తీర్మానానికి ప్రాతిపదిక.

చేనేత పరిశ్రమ ఇక దేశంలో అవసరం లేదని ప్రభుత్వాభిప్రాయం అన్నిరంగాలలో ఉత్పత్తిని అధునికం చేయాలనే సిద్ధాంతం శాస్త్రీయంగా కనిపించినా, మన దేశ పరిస్థితుల్లో, ముఖ్యంగా చేనేత రంగంలో దాన్ని అమలుజరిపితే వచ్చే ఇబ్బందులు సామాన్యమైనవి కావు

చేనేత పరిశ్రమకు సహాయం పేరుతో ప్రభుత్వం కొన్ని పథకాలను అమలు జరుపుతూనే మరోవైపున అసలు చేనేత పరిశ్రమకు క్రమంగా ఉద్వాసన చెప్పేందుకు తగిన మార్గాలు అనుసరిస్తున్నది ఇలాంటివాటిలో కసుంగో కమిటి నివేదిక, అశోకమెహతా కమిటి నివేదికముఖ్యమైనవి

తృతీయ ప్రణాళికలో మిఱులు పవర్‌మగ్గాలు చేనేత పరిశ్రమ - ఈ మూడింటిలోనూ 870 కోట్ల గజాలు ఉత్పత్తి అవుతుందని అంచనా నాల్గవ ప్రణాళికలో పెరిగే వస్త్ర వినిమయం 150 కోట్ల గజాలుంటుంది కనుకనే నాల్గవ ప్రణాళికలో ఒక లక్ష పవర్‌మగ్గాలను చేనేత మగ్గాల స్థానే ప్రవేశపెట్టాలని అశోక మెహతా కమిటి అంటున్నది

మిల్లుల్లోనూ, విడివిడి యూనిట్లు కూడ ప్రస్తుతం దేశంలో దరిదాపు 6 లక్షల పవర్ మగ్గాలున్నాయి నాల్గవ ప్రణాళికలో చేనేత పరిశ్రమ రంగంలో నెల కోల్పాలనుకొంటున్న, లక్ష పవర్ మగ్గాలనుకూడ కలిపితే, 1971 నాటికే 5 లక్షల 6 వేల పవర్ మగ్గాలు మొత్తం దేశంలో వుంటాయి

ఒక్కొక్క పవర్ మగ్గం ఏటా 18000 మొదలుకొని 20 000 గజాల వరకు నేయగలదు నాల్గవ ప్రణాళికా కాలంలో ఏటా కావలసుకొంటున్న 1050 కోట్ల గజాల బట్టను ఈ మగ్గాలే దరిదాపుగా ఉత్పత్తి చేయగలవు. ఆ స్థితిలో చేనేత పరిశ్రమ అనేది దేశంలో వుంటుందా అనేది సందేహం

అయితే, నాల్గవప్రణాళికలో చేనేత పరిశ్రమకు 800 కోట్ల గజాలబట్ట ఉత్పత్తిని కేటాయించామనుగదా అని ప్రభుత్వం చెప్పవచ్చు దరల పెరుగుదలవల్ల, రాను రాను ప్రజల జీవన ప్రమాణంతగ్గిపోతూవుంటే ప్రభుత్వం అంచనా వేస్తున్న అదనపు వస్త్ర వినిమయానికి అవకాశముంటుందా? ఉన్నా, పైన విరూపించినట్లు ఆ అదనపు వస్త్రాలను కూడా పవర్ మగ్గాలే ఉత్పత్తి చేయగలవు. కదా?

అంతేకాదు పవర్ మగ్గాలు "మిల్లులు' గాగాక చిన్న చిన్న యూనిట్లుగా (8 పవర్ మగ్గాలు గల యూనిట్‌ను "కుటుంబ యూనిట్" అంటున్నారు.) పెట్టటానికి మిల్లుల వారూ, మధ్యతరగతి పెట్టుబడిదారులు బాగా ముందుకువస్తున్నారు. ఎందుకంటే ప్రభుత్వమిచ్చే అప్పులు, సాంకేతిక సహాయం మొదలయిన సౌకర్యాలుకాక 1 నుండి 8 మగ్గాల వరకు ఎక్సయిజ్ డ్యూటీ లేకపోవడం చాల ప్రధాన కారణం చేనేత పరిశ్రమ రక్షణ కంటూ కేటాయించిన కొన్ని ప్రత్యేక రకాల వస్త్రాలను కూడ ఇవి నేయవచ్చు కార్మిక చట్టాలూ వర్తించవు.

తమకు ప్రత్యామ్నాయంగా వృత్తి చూపించే గ్యారంటిని ప్రభుత్వం యివ్వగలిగితే పవర్ మగ్గాల ప్రవేశాన్ని చేనేత కార్మికులు వ్యతిరేకించరు కాని ఆ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవటంలేదు

ఇప్పటికే నిరుద్యోగ సమస్యతీవ్ర రూపం వహించింది మూడవప్రణాళికారంభానికి 89 లక్షల మంది నిరుద్యోగులు వుంటే నాలుగో ప్రణాళికాంతానికి వీరి సంఖ్య కోటి 20 లక్షలకుతక్కువ వుండదనీ వీరుకాక కోటి 80 లక్షల మంది పాక్షిక నిరుద్యోగులుంటారని ప్రభుత్వ అంచనా బంగారు కంట్రోలు ఉత్తర్వు మూలంగా విరుద్యోగులయిన లక్షలాది స్వర్ణకారు లందులో చేరలేదు పవర్ మగ్గాల పథకమే అమలు జరిగితే వీరికితోడు మరో 30 లక్షల కుటుంబాలు నిరుద్యోగానికి గురవుతాయి

దేశంలో నేడు రిజిస్టరయిన చేనేత మగ్గాల సంఖ్య 30 లక్షల వరకు ఉంటుంది, వీటిలో 25 లక్షల మగ్గాలు పనిచేస్తున్నాయని భావించినా, ఈ పరిశ్రమ 500 కోట్ల గజాలను అంటే దేశానికి కావలసిన బట్టలో సగం - ఉత్పత్తి చేయగలదు

అయితే ఈ పరిశ్రమను ప్రోత్సహించే నవ్యమైన పద్ధతులు అవలంబించడం అవసరం, మొత్తం మగ్గాలన్నిటినీ, సొసైటీలలో సంఘటితం చేయడం. వేర్వేరు రకాల వస్త్రాలను ప్రమాణీకరించడం, నాణ్యమైన బట్ట తయారీకి పెట్టుబడి నిచ్చి సహాయపడడం, ద్వారా చేనేత రంగానికి "స్టేట్ ట్రేడింగ్" పద్ధతిని అమలు జరపడం అవసరం

లక్ష పవర్ మగ్గాల స్థానానికు 105 కోట్లు వ్యయం చేస్తే యత్నం కన్న సుమారు 25-30 లక్షల కుటుంబాలకు జీవనాధారం కలిగిస్తున్న చేనేత పరిశ్రమకు సౌకర్యాలు కలిగించడం ప్రభుత్వ కర్తవ్యం.

ఫిబ్రవరి 16 నుంచి పశ్చిమ బెంగాల్ లో అధ్యాపకుల సమ్మె

శాసనసభలో వాయిదా తీర్మానం

కలకత్తా ఫిబ్రవరి 10

పశ్చిమ బెంగాల్‌లో ఫిబ్రవరి 16 నుంచి ప్రారంభం కానున్న ఉపాధ్యాయుల సమ్మె విషయం చర్చించాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీమతి ఇలా మిత్రా ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని నేడు స్పీకరు శ్రీ కె పి దాస్ తోసిపుచ్చారు

త్వరలో ప్రారంభంకానున్న ఈసమ్మెవల్ల, రాష్ట్ర విద్యారంగంలో పరిస్థితి తీవ్రతరమవుతుందని గత అయిదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎంతో ఓర్పు వహించారని, అదిక వేతనాలను వారికి మంజూరు చేయడం కార్యమని శ్రీమతి ఇలా మిత్రా వివరించారు

విస్సాకోడేపు పంచాయితీ ఏరియాలో ఎరువుల కొరత

25 వేల ఎకరాలు దెబ్బతిని పోయే ప్రమాదం

విస్సాకోడేపు, ఫిబ్రవరి 9

విస్సాకోడేపు పంచాయితీ సమితి ఫిబ్రవరి 8 న ఇక్కడ సమావేశమైంది

"ఈ పంచాయితీ సమితి ప్రాంతానికి కేటాయించిన ప్రకారం, ఎరువులు సప్లయి కావటం లేదని, సప్లయిచేసిన మేరకు కూడా చాలా తక్కువగా సప్లయి చేయటం జరుగుతున్నదని సమితి సమావేశంలో పలువురు సభ్యులు పేర్కొన్నారు.

సకాలంలో ఎరువుల సంపిణీ జరగకపోయినందువల్ల పంటలు పాడయే పరిస్థితిని ప్రభుత్వదృష్టికి తెస్తూ పంచాయితీ సమితి ఒక తీర్మానం చేసింది.

రసాయనిక ఎరువులు పంపిణీ సకాలంలో జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి. స్థానికావసరాలు గమనించకుండా ఇక్కడనుండి ఇతర ప్రాంతాలకు ఎరువులను తరలించటాన్ని అపు చేయాలి. ఈ ప్రాంతంలో నాట్లు అయిపోయి నప్పటికి వ్యవసాయ డిపార్టుమెంటు వారు సిఫార్సు చేసిన ప్రకారం రైతులు తమ పొలాలలో ఎరువులు చల్లటం జరగలేదు ఈ పరిస్థితికి ఎరువుల లభ్యంకాకపోవటమే కారణం డిపార్టుమెంటువారు సిఫార్సు చేసిన ఇతర ఏ. ఎస్. ఎరువుల రకాలు దొరకటంలేదు కాబట్టి ప్రస్తుతం నిల్వవున్న ఏ ఎస్. సిద్రి ఎరువులను రైతులకు సరఫరాచేయాలి ఇందుకుగాను మెటనే తగుచర్యలు తీసుకోవాలి. ఈ ఎరువుల సైనా వెంటనే సప్లయి చేయకపోయినట్లయితే పంచాయితీ సమితి ఏరియాలోని సుమారు 25 వేల ఎకరాల పంట దెబ్బతినిపోయే ప్రమాదంవుంది' అని పంచాయితీ సమితి తన తీర్మానంలో తెలియజేసింది.

పరిపాలనలో సంస్కరణలు సత్వరంగా కొనసాగవడానికి తలపెట్టిన చర్యలు అత్యున్నత స్థాయిలో అమోదం పొందినట్లు తెలుస్తోంది.

ఐరాసను స్తంభింప జేసేందుకు అమెరికా ప్రభుత్వ కుటిలనీతి

ఆ కుట్రలను విఫలం చేయవలసిన అవసరం

ఆర్థిక సంక్షోభాన్ని కృత్రిమంగా సృష్టించి ఐరాస కార్యక్రమాలలో ప్రతిష్టంభన తెచ్చేటందుకై అమెరికా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఇటీవల బయటపడుతున్నాయి, ఈ ప్రయత్నాల వెనుకనున్న రాజకీయపుపెత్తుల విషయంలో నే దెవ్వరికి సందేహలేదు.

శాంతినిగురించీ, వలస వ్యతిరేక పోరాటాలను గురించీ ఐరాసలో నిజంగా చర్చలు జరిగి, వానికి సంబంధించిన ప్రధాన సమస్యలను పరిష్కరించడం పీఠాత్రం కిట్టనివారు అమెరికాలోనూ అట్లాంటిక్ కూటమి రాజ్యాలలోనూ వున్నారు.

ఐరాసలో తమ పెత్తనం సాగకపోతే దానిని కూలగొట్టాలనేది వారి ఎత్తు అటువంటివారికి అమెరికా ప్రభుత్వం బాగాసాయపడుతూంది.

ప్రస్తుత జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కావడానికి చాలా ముందుగానే అమెరికన్ పత్రం పోలియటూ ఇతర దేశాలూ బకాయిలను చెల్లించేలా చేసి తీరాలని ప్రకటనలు చేశాడు అంటే ఐరాస తిండాలో స్వామ్యవాదులు కాంగోలోనూ, మధ్య ప్రాచ్యంలోనూ నడిపిన దురాక్రమణ దర్యలు అర్చులను పోలియటు మొదలయిన దేశాల నుంచి వసూలుచేయాలని వారి ఎత్తు లేకపోతే జనరల్‌అసెంబ్లీలో వారికి చోటులేకుండా చేయాలన్నాడు

19 వ అర్థికలు

ఈ సందర్భంగా ఐరాస నిబంధనావళిలోని 19 వ అర్థికలను సుదాహరించడం పరిపాటి అయింది ఈ అర్థులలో అ అర్థికలకు ఏ మాత్రం సంబంధములేదు మామూలు చందాలుబకాయిపడడం గురించినది ఆ అర్థికలు, సోవియట్ దేశాలు మామూలు చందాలను అచ్చితంగా చెల్లించి వేస్తున్నారు.

ఐరాస సభ్యులలో అధిక సంఖ్యాకులను ముఖ్యంగా కొత్తగా ఏర్పడిన ఆసియా, ఆఫ్రికారాజ్యాలను 'అర్థిక సంక్షోభం" పేరుచూపి బెదిరించాలని అమెరికా ప్రభుత్వం ఆలోచన. ఐరాస ద్వారా లభిస్తున్న పొంకే తికాని సహాయం ఈఆర్థిక సంక్షోభం కారణంగా దొరకదని బెదిరించింది. ఆ విధంగా అది ఐరాసను తను చెప్పినట్లు నడిపించాలని చూసింది.

సంభాషణలు

అనేక నెలలుగా చర్చలూ సంప్రతింపులూ సాగుతున్నాయి ఐరాస సభ్యులలో చాల మంది అమెరికను ప్రభుత్వ ప్రతినిధులుచేత బెదిరిత్యాన్ని గమనించేటట్లు చేయాలనీ, ఉభయ పక్షాలకూ ఇబ్బంది కలగకుండా ఐరాస సంస్థ మామూలుగా, ఉపయోగకరంగా కార్యక్రమాలను నిర్వహించునట్లుగా చేయబడే నిర్ణయాలు ఐరాస సర్వసభ్య సమావేశంలో ఆమోదింపబడుతున్నాయి

జి. రథియానీ

ఆఫ్రో - ఆసియన్ రాజ్యాలు ప్రతిపాదన నది ఆమోదింపలేదు. ఐరాస పరిస్థితి ప్రమాదంలో ఎదేంధంగా అది వ్యవహరిస్తూంది

హద్దులేని దుష్ప్రచారం

అమెరికను ఎత్తుకలు ఐరాసమీద హద్దు పద్దులేని దుష్ప్రచారం సాగిస్తున్నాయి తప్పుడు వార్తలు ప్రచారం చెయ్యడానికి విస్పష్టంగా వున్న పోలిష్ దేశాలప్రతినిధిని గంద్ర నోళ వరదడానికి అది ఏమాత్రం వెగ్గువడడం లేదు

బెదిరింపులూ బుజ్జగింపులూ ధారాళంగా సాగిపోతున్నాయి, కాస్త మెత్తబడతారని తోస్తే ప్రతినిధులనూ, ఐరాస కార్యదర్శి వర నిర్వాహకులనూ మెటబడుతున్నారు, బెదిరిస్తున్నారు లొ గతిస్తున్నారు

ఐరాసలో బహుకీష్టపరిస్థితి ఏర్పరుచూంటూ దానిను చిఛ్ఛాపోసియా పైదొలగడం ఒక నమాదనూచుగా తీసుకోవాలి ఐరాసలో వ్యవహారాలు జరుగుతున్నతీరు చాలా అసంతృప్తికరంగా వున్నదనీ, దానిలో పాశ్చాత్యవాద దేశాలు వలస ప్రయోజనాలదృష్టితో తమ ఆలోచనల నితర దేశాలపై బలవంతంగా రుద్దుతున్నారనీ ఆర్థం నూచించబడుతూంది.

ఇప్పుడున్న ప్రశ్న ఇది:

ఐరాస సభ్యులు కొందరు ఆ సంస్థను అంతర్జాతీయ సహకారం సమానంగా నాగే విధంగా నడపడానికి, అభివృద్ధి చెందిన దానికి కృషిచేస్తున్నారు. వీరి సంఖ్య చాలా ఎక్కువ ఇది ఐరాసను బలహీనపరచడానికై అమెరికా నేస్తున్న ఎత్తులను తిప్పివేయడంకు సర్వ విధాల కృషి చేయాలి

ప్రస్తుతం వున్న అర్థిక క్షేత్రాన్ని అక్షరపట్టుకొని ఐరాస ప్రధాన ప్రయోజనాలకే విరుద్ధమైన నిర్ణయాలను జనరల్ అసెంబ్లీ చేత చేయించడానికి, ఆ విధంగా ఆ సంస్థ నిర్వహించవలసిన యావత్తు కార్యక్రమాలకు పూచీ లేకుండా చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను నిరాకరించాలి.

ఇటీవల జనరల్ అసెంబ్లీలో కలత వ్యతిరేకులను మెజార్టీ ఏర్పరిచింది ఆఫ్రో-ఆసియన్ దేశాలకూ సోషలిస్టు దేశాలకూ సాన్నిహిత్యం ఏర్పడింది. అమెరికా నాయకత్వాన వున్న సామ్రాజ్యవాద కూటమి ఆ సమావేశపు ఎదుట ఏదీ నిస్సహాయంగా వుంది. ఆ దశలో వారిమాట అక్కడ చెల్లుబడికాదు.

ప్రజలకు వ్యతిరేకంకాదు

తమ స్వార్థం సాధించుకొనే దుర్మార్గపు పోకడలున్న కూటమివారిని అచ్చితంగా ఆనుసరిస్తున్న ప్రజల ప్రయోజనాలకు ఎదుర్దుగా ఐరాస పనిచేయడం జరగదు

ఐరాస ప్రణాళికకు విరుద్ధమైన నిర్ణయాలను జనరల్ అసెంబ్లీమీద రుద్దబోతే పోలియటూ ఇతర సోషలిస్టు దేశాలూ అచ్చితంగా ఎదుర్కొంటాయి. అటువంటి ప్రయత్నాలు ఐరాస భవిష్య కార్యక్రమాలన్నింటికీ నష్టకరం.

విస్తృత ప్రాతిపదికగల అంతర్జాతీయ సంస్థయైన అసెంబ్లీయందే సోషలిస్టు యూనియన్‌కూ ఇతర శాంతి కాముక దేశాలకూ ఎంతో శ్రద్ధ వున్నది గనుక వాని చేత ఐరాస ప్రణాళిక ప్రధాన లక్ష్యాలకు విరుద్ధంగా, స్వీయ నియమాలకే వ్యతిరేకంగా వాని చేత ఒప్పించగలమని అమెరికా, దాని అనుకూల దేశాలూభావిస్తూ వుంటే అది కేవలం భ్రమ

శాంతికొరకై పోరాటం

ఐరాసలోనూ, బయటా కూడా సోషలిస్టు యూనియన్ నిరంతరాయంగా శాంతికోసమూ ప్రజల భద్రతకోసమూ, తటస్థ వ్యవస్థ ఐక్యతకోసమూపోరాటంసాగిస్తూనేవుంటూనే ఈ పోరాటంలో దానికి శాంతికాముక ప్రజలందరి వత్తాసూ వుంది ఈ యుద్ధపు మహత్తర శక్తులన్నింటి తోడ్పాటూ వుంది ఆ విధాన్ని వ్యతిరేకిస్తున్న సామ్రాజ్యవాదిశక్తులు విజయం పొందే దుకీ నాటి పరిస్థితులేమాత్ర తోడ్పడవు

ఐరాస సంస్థను నిర్వీర్యం చేసేటందుకు ప్రయత్నిస్తే ఆ సంస్థ సభ్యులు అత్యధిక సంఖ్యలో ఎదుర్కొంటారు ఐరాసను ప్రతిష్టదిగిన చేయడానికై జరిగే ప్రయత్నాలు విఫలమయి తీరతాయి.

(న్యూఏజ్ నుంచి)

సోషలిస్టు దేశాల ఐక్యత అవశ్యకత

ఉత్తర కొరియా రాజధానిలో కోసిగిన్ ఉద్ఘాటన

మాస్కో ఫిబ్రవరి 11

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో పీర్చడిన విభేదాలు తొలగిపోవాలని సోవియట్ ప్రధాని కోసిగిన్, ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్యాంగ్‌లో తన రాష్ట్ర పర్యటలో ప్రసంగిస్తూ నొక్కి చెప్పారు. మన అభివృద్ధికి అరికట్టడానికి, విప్లవ శక్తులమధ్య వీరిక శేరకమే అన్నిటికన్నా ముఖ్యమని శత్రువులందనా" అని ఆయన అన్నారని 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది

ఉత్తర కొరియాకూ మీ సందర్శనమ ముగించుకొని, స్వదేశానికి తిరిగివెళ్లు ప్రధాని కోసిగిన్ నిన్న చైనా రాజధాని పెకింగ్‌లో అడుగుపెట్టి ఈనేత సాంగాంగ్ చెప్పాడు ఉత్తరకొరియా ప్రధాని కిమ్ ఇల్ సుంగ్ కోసిగిన్ విమానానికి ఎదురేగి సగౌరవంగా తోడ్కొని వచ్చారు

ఉత్తర కొరియా ప్రధాని కిమ్ ఇల్‌సుంగ్ కిమ్ ఇల్ సెన్ తదితర నాయకులంతా కోసిగిన్‌కి, ఆయన వెంటవున్న సోవియట్ ప్రతినిధి వర్గానికి సుస్వాగతం పలికారు

సోవియట్‌లో తన దేశ మైత్రిని ఐక్యతకూ ఎక్కువ చేసి మనకు తాను సర్వశక్తులా కృషిచేస్తున్నామని కిమ్ ఇల్ సుంగ్ తన స్వాగతోపన్యాసంలో అన్నారు. ఈ సందర్భాన్ని బట్టికూడా ఉత్తర కొరియా ప్రజలు అమూల్యమయిన విధంగా పరిణమిస్తున్న దన్నారు ఇరు దేశాల మధ్య సంప్రదాయసిద్ధమైన మైత్రి మరింత ఎటిషుకావడానికి సోవియట్ ప్రతినిధివర్గం రాక దోహదకరం కాగలదన్నారు.

కోసిగిన్ బహిరంగ సభలో ఉత్తర కొరియాకు తమ రాక ఇరుదేశాల ఉమ్మడి ఆశయాలకు తోడ్పడగలదని అనిపిస్తున్నదన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రస్తుత విభేదాలను తొలగించుకొని, ఐక్యతను పటిష్టం చేసుకోవలసిన అవసరతకను నొక్కివెప్పారు.

సోషలిస్టు దేశాలన్నిటిమధ్య ఐక్యతకు ఎక్కువ ప్రాధాన్యం ఉందన్నాడు

సోషలిస్టు దేశాలమధ్య ఐక్యత యొక్క ప్రాధాన్యాన్ని నొక్కివెప్పుతూ ఉత్తరకొరియా పత్రికలు నేడు కోసిగిన్ రాక సందర్భంలో 'ఇజ్వెస్తియా' మొదటి పేజీలో ప్రచురించిన సంపాదకీయాలు రాశాయి.

పెకింగ్‌లో విందు మావో ప్రభృతులతో సంభాషణ

ఈనేత పెకింగ్‌లో బయలుదేరేముందు కోసిగిన్, చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావో, ప్రధాని చౌ-ఎన్-లై మొదలయిన నాయకులతో సంభాషణలు జరిపారు

చౌఎన్‌లై విమానాశ్రయానికి వచ్చి కోసిగిన్‌కి వీడ్కోలిచ్చారు బ్రెజ్నెవ్, పోడోర్నీ, మిలోహోస్‌లు తన అభినందనలను అందజేయవలసిందిగా చౌ ఎన్ లై కోసిగిన్‌ని కోరారు

చౌఎన్‌లై వద్ద సెలవు తీసుకుంటూ కోసిగిన్ ఇలా అన్నారు

"సమస్యలను కలిసి పరిష్కరించేందుకు రోమియట్ చైనాలు సరసరం వహరించాలి సోగలనే నా నమ్మకం. అన్ని సమస్యలనూ పరిష్కరించడానికి మనం సర్వశక్తులూ కృషి చేయగలమనేందుకు నాకు సందేహంలేదు"

హనోయ్‌లో వీడ్కోలు

సోవియట్ ప్రధాని కోసిగిన్ హనోయ్ నుండి నిన్న బయలుదేరేముందు విమానాశ్రయంలో మాట్లాడుతూ ఉభయ దేశాలమధ్య నిజమైన సోదరభావం, అవగాహనలోను సంభాషణలు జరిగాయని అన్నాడు, "అనేక అంతర్జాతీయ సమస్యలపై మేము నిర్మాణాత్మకంగా చర్చలు జరుపుకొన్నాం. ఇందోచైనా ద్వీపకల్పంలో నేడు ఏర్పడిన పరిస్థితి ప్రత్యేకంగా పరిశీలించాం. ముఖ్యంగా ఇటీవల అమెరికా సామ్రాజ్యవాదుల, దక్షిణ వియత్నామ్‌లోని వారి కీలుబొమ్మలు జరిపినకవ్వింపు చర్యల గురించి ప్రత్యేకంగా పరిశీలించామన్నాము

ఇజ్వెస్తియా లో మావో-కోసిగిన్‌ల ఫోటో

పెకింగ్‌లో ఈనేత ఉపయం కోసిగిన్, మావోతో సంభాషణలు జరుపుతున్నప్పుడు తీసిన ఫొటోను సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' మొదటి పేజీలో ప్రచురించింది.

వినిమయ వస్తువులపై పన్ను విధింపుకూడదు

భారతప్రభుత్వానికికమ్యూనిస్టుపార్టీ మెమొరాండం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

సాధారణ జీవితావసరాలమీద ఏవిధమైన ప్రత్యక్ష, పరోక్ష పన్నులను ఇంకేవీ విధించవలదని, ఆ విధంగా చేస్తే వారి జీవన వ్యయ ప్రమాణం దెబ్బతింటుందనీ భారత కమ్యూనిస్టుపార్టీ భారత ప్రభుత్వాన్ని కోరింది.

ఆహార వస్తువుల ధరలను, బట్టలు సంచదార, రాద్య తైలాలు మొదలయిన వాటి ధరలను పెంచటకు తోడ్పడుతున్న వస్తువులను అనుకూలమైన విధంగా సవరించాలని పార్టీ అర్థిస్తోంది.

భారత కమ్యూనిస్టుపార్టీ వైస్ చైర్మన్ శ్రీ ఎస్ ఎ. డాంగే ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామచంద్రరావు, కార్యదర్శి వర్గసభ్యులు శ్రీ యోగేంద్రశర్మ, రమేష్ దుద్రాల్లు విన్న ఒక మెమొరాండాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి సమర్పించారు

రాష్ట్రాలే ప్రణాళికలు రచించాయి, సవరణలు కావాలంటే గుత్తసంస్థలమీద సరాసరి పన్నులు వేయవలసిందనీ ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలనుంచి మినహాయింపు చేసుకోవాలనీ, అధికంగా లాభం వచ్చే వినియోగ పరిశ్రమలకుకూడా ప్రభుత్వరంగాన్ని విస్తరింప చేయాలనీ మెమొరాండం సూచించింది.

బ్యాంకులనూ, ఎగుమతి-దిగుమతి వ్యాపారాన్నీ, థీమావ్యాపారాన్నీ, ఆహారధాన్యాల వ్యాపారాన్నీ జాతీయం చేయాలనీ, కేంద్ర పథకాలలో దుర్వ్యయంతగ్గిందాలనికూడా అందులో సూచించబడింది.

వస్తువులు తగ్గించాలనీ, గుత్త సంస్థలను విడగొట్టి వెయ్యాలనీ కోరుతూ మెమొరాండం గ్రామికవర్గమూ, రైతాంగమూ, మేధావివర్గమూ దేశంలోని పుత్పత్తి శక్తులను దేశానికి ప్రజలకూ లాభించే విధంగా సంపూర్ణంగా వినియోగించేటట్లు శక్తివంతన లేకుండా తోడ్పడుతారని హామీ యిచ్చింది.

కార్మికులూ, కార్మిక సంఘాలూ తమ హక్కులకోసమూ తమకు రావలసిన వాని కోసమూ పోరాడుతున్నా, ఉత్పత్తిని పెంచడంలోనూ, కీలక పథకాలలో విధ్వంసం జరగకుండా నిరోధించడంలోనూ, అనితి వినియోగానికు గురికాకుండా చేయడంలోను, శ్రమల నిర్వహణలో, ముఖ్యంగా ప్రభుత్వరంగ పరిశ్రమల నిర్వహణలో ప్రజాతంత్రాన్ని నెలకొల్పడంలోనూ తమ పంతు బాధ్యతను నిర్వహించడానికి వ్యతిరేకుల కారవి అ మెమొరాండం తెలుపుతూంది.

"విస్తృతమైన మరాబు హుండీ మార్కెటు"ను ప్రవేశపెట్టి బ్యాంకు యజమానుల తోడ్పాటు పొందుతున్నదని నేడు తెలిపినదన్నాడు. దొంగ నిలవదారులు తమ గుప్తధనాన్ని దాచుకొనేటందుకు కిది పనికి వస్తోంది వస్తాయి మన పరిశ్రమలు అభివృద్ధి పొందకుండా బలహీనపడ్డాయి అభివృద్ధి కోరకపోవడం అంగ్లో - అమెరికన్ సంపదల కిక్కడ పునాది నిర్మించాయి" అని వివరించింది

ఆర్థికాభివృద్ధి పథకాలు విజయం పొందడంలో వ్యవసాయం యొక్క ప్రాముఖ్యమును అది నొక్కి చెప్పింది, సరియైన గరిష్ట కమతపట్టాలను గట్టిగా అమలుజరిపి దేశమంతటా వ్యవసాయ సంస్కరణలమవుతి చేయాలంది

దొంగ నిలవదారులమీదనూ పట్టాన్యాపారులమీదనూ గట్టి దర్యాలు తీసుకోవడానికి ప్రభుత్వం అ గీకరించడంలేదని చెప్పుతూ దేశమంతటా ప్రభుత్వ కోఆపరేటివ్ సొసైటీలను నెలకొల్పి, వినియోగవస్తువుల ధరలను కంట్రోలు చేయడానికి పూనుకోవా లన్నారు,

మనదేశ ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే విధంగా విదేశ మందుల కంపెనీల మందుల ధరలు చాల ఎక్కువగా వసూలు చేసున్న విషయాన్ని అ మెమొరాండం ప్రధానికి గుర్తుచేసింది.

లాభాల గురించీ, గ్రామికుల్ని గురించీ ప్రభుత్వం తాను అనుసరిస్తున్న విధానాలను గ్రామిక ప్రజలకు అనుకూలంగా వుండే విధంగానూ, గుత్తసంస్థలకు వ్యతిరేకంగా వుండే విధంగానూ మార్చుకోవాలని కోరారు.

విదేశాంగ విధానం గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం ఏదైనా వంకాలోనే నడుస్తున్న యుద్ధపుకవ్వింపులకు, వలసవిధానానికి నయా వలస విధానానికి వ్యతిరేకంగా గట్టిగా చొరవ తీసుకొనడంలో విఫలం కావడం విచారకరం" అని మెమొరాండం తెలిపింది

వలస, నయావలస విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలను సమర్థించే దృఢతరమైన' విధానాన్ని అనుసరించాలని దానిలో కోరారు.

మలేషియాను భారత ప్రభుత్వం సమర్థిస్తున్నట్లు కనిపిస్తున్నదనీ, దానిలో బ్రిటిష్ సైనిక స్థావరాలు నిలవడం దృష్ట్యా ప్రజల వలస విధానంయొక్క గస్తీ కేంద్రంగా దానిని తాను తగడం గమనిస్తే వర్తమాన అవసరాలవల్లనే ధరలు పెరగకతప్పదనీ ప్రభుత్వ సూత్రీకరణ ఎంత తప్పో అర్థం అవుతూ వుందన్నారు.

భారతదేశంలో పెట్టుబడులు పెట్టేటట్లు ప్రోత్సహించేటందుకు సామ్రాజ్యవాద దేశాల నుంచివచ్చిన విజ్ఞప్తులు ఎన్నెన్నో ఎన్నుల సౌకర్యాలు లాభాల సౌకర్యాలు కలిగించబడుతూంది ప్రస్తావించి అ మెమొరాండం 'ఈ విధానం వలన పెద్ద పెద్ద గుత్త సంస్థలు వస్తాయి మన పరిశ్రమలు అభివృద్ధి పొందకుండా బలహీనపడ్డాయి అభివృద్ధి కోరకపోవడం అంగ్లో - అమెరికన్ సంపదల కిక్కడ పునాది నిర్మించాయి" అని వివరించింది

వలస, నయావలస విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలను సమర్థించే దృఢతరమైన' విధానాన్ని అనుసరించాలని దానిలో కోరారు.

మలేషియాను భారత ప్రభుత్వం సమర్థిస్తున్నట్లు కనిపిస్తున్నదనీ, దానిలో బ్రిటిష్ సైనిక స్థావరాలు నిలవడం దృష్ట్యా ప్రజల వలస విధానంయొక్క గస్తీ కేంద్రంగా దానిని తాను తగడం గమనిస్తే వర్తమాన అవసరాలవల్లనే ధరలు పెరగకతప్పదనీ ప్రభుత్వ సూత్రీకరణ ఎంత తప్పో అర్థం అవుతూ వుందన్నారు.

భారతదేశంలో పెట్టుబడులు పెట్టేటట్లు ప్రోత్సహించేటందుకు సామ్రాజ్యవాద దేశాల నుంచివచ్చిన విజ్ఞప్తులు ఎన్నెన్నో ఎన్నుల సౌకర్యాలు లాభాల సౌకర్యాలు కలిగించబడుతూంది ప్రస్తావించి అ మెమొరాండం 'ఈ విధానం వలన పెద్ద పెద్ద గుత్త సంస్థలు వస్తాయి మన పరిశ్రమలు అభివృద్ధి పొందకుండా బలహీనపడ్డాయి అభివృద్ధి కోరకపోవడం అంగ్లో - అమెరికన్ సంపదల కిక్కడ పునాది నిర్మించాయి" అని వివరించింది

ఆఫ్రికాలోని నల్లజాతి మైనారిటీ వర్గంలో ఆ జిలా కాంగ్రెస్ కార్యకర్తలో ఏర్పడ్డ బైరెడ్డు శ్రీ రామా కరియప్ పోటీ చేస్తున్నాడు శ్రీ రామా కరియప్‌ను కమ్యూనిస్టుపార్టీ పోటీ పార్టీ రెండూ బలపరుస్తున్నాయి.

పార్లమెంటు ఎన్నికల్లో పోటీపార్టీ నాయకుడు శ్రీ సంబూద్రిపాద్‌తో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్, జనసంఘ్ అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

కేరళ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి కమలంతో కమ్యూనిస్టుపార్టీ, పోటీ పార్టీ అభ్యర్థులూ జనసంఘ్, స్వతంత్రపార్టీలు నిలబెట్టిన ఇద్దరితోనూ పోటీ చేస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు, ప్రేదుయూనియన్ నాయకుడూ అయిన శ్రీ పి. బాలచంద్ర మీనన్‌తో శ్రీమతి లీలా దామోదర్ మీనన్, కేవీరామకృష్ణ (యస్. యస్. పి.) పోటీచేస్తున్నారు.

కేరళ ఎన్నికల్లో 133 సీట్లకు 620 మంది పోటీ

3 చోట్ల మాత్రమే ముఖాముఖి పోటీ

తిరువనంతపురం, ఫిబ్రవరి 11

కేరళ మధ్యంతరపు ఎన్నికలో ఉపసంహరణ గడువు దాటిన తరువాత, ఇప్పటివరకిన వార్తలనుబట్టి మొత్తం 133 స్థానాలకు 620 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరి

బందరు ఓడ రేవు మూతబడే ప్రమాదం

రాష్ట్రాభివృద్ధిలో దీని నొక భాగంగా పరిగణించాలని శ్రీ బ్రహ్మయ్య విజ్ఞప్తి

బందరు ఫిబ్రవరి 12

కేంద్ర ప్రభుత్వపు గ్రాంటును కూడా వినియోగించక మురగ పెడుతూ రాష్ట్రప్రభుత్వం అశ్రద్ధచేయడం ఫలితంగా బందరు రేవు మూత పడే స్థితి వచ్చిందని మొన్న నిక్కడ జరిగిన బందరు రేవు మహాసభలో వక్తలు హెచ్చరించారు ఈ రేవు అభివృద్ధి రాష్ట్రాభివృద్ధిలో ఒక భాగంగా పరిగణించి విజయం లభించే వరకూ ఆందోళన జరపాలని సభాధ్యక్షులు శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్య హెచ్చరించారు

ఆంధ్రప్రదేశ్ కౌన్సిలు మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతను బందరు పురమందిరంలో ఇటీవల బందరు ఓడ రేవు మహాసభ జరిగింది

ప్రారంభంలో సభను ఏర్పాటుచేసిన కౌన్సిలు మండలి సభ్యులు శ్రీ మండలి కృష్ణారావు బందరు రేవు చరిత్ర ప్రాచీన ఔన్నత్యము, నేటిదుస్థితులను వివరించారు. 10 సంవత్సరాల క్రితం సంవత్సరానికి 3 లక్షల టన్నులు ఇనుప రాయి యీ రేవునుండి ఎగుమతి చేయబడితే గడచిన సంవత్సరం 50 వేల టన్నులకు పడిపోయిందన్నారు.

ఆయన యింకా ఇలా అన్నారు:

"వాడ్డునుండి స్టీమరు వరకు 4 మైళ్ళ దూరమే వున్నప్పటికి పడవలు నడిచే ఇప్పటి పేరు అష్టా-క్రంగా 9 మైళ్ళ దూరం ప్రయాణించవలసి వస్తుంది 6 దివిడ్డ పాటు పోటులలో నిత్యం దిబ్బలేయడంవల్ల పడవలు నిలవలేకపోయిందటం ఒకొక్కప్పుడు మునిగిపోవడం కూడా జరుగుతోంది. యీ గండివద్ద మెరకను కాలువ పొడవునా యేర్పరచే మెరకలను తొలగించడానికిగాను నియమించబడిన డ్రెడ్జరు 'అజంత గోదావరి' యొంతమాత్రమూ పనిచేయక నిరుపయోగంగా వుంది. ఈ రేవు అభివృద్ధికి కేంద్రం గ్రాంటు ఉచ్చిన 15లక్షలు రూపాయలు, రిజర్వు ఫండు 10 లక్షలు అనేక సంవత్సరాలుగా ఖర్చు చేయబడక రేవుపాలిపై కవాణా నిలిచిపోయింది చివరకు ఈ రేవుకు వచ్చే స్టీమర్లకు సరుకు సకాలంలో అందక వేలకొలది రూపాయలు దెమిరేజని వర్తకులు వెళ్లించవలసి వస్తోంది.

ఈ రేవుద్వారా ఎగుమతులు జరగవలసి పరిస్థితి యేర్పడింది. జాతీయ జనిజ వ్యాపార సంస్థ బందరురేవు రవాణాకు పనికిరానిదని నిర్ణయించి ఏప్రిల్ 1వ తేదీనుండి రేవును మూసివేయాలని నిర్ణయించింది

ఇది చాల ప్రమాదకర నిర్ణయము. బందరు రేవు స్వభావపరిస్థితుల దాలు ఉపయోగకరమైనవి చౌకగా ఎగుమతులు జరిగే అవకాశమున్నది రైలు-రోడ్డు మార్గములకు అందుబాటులో వుంది. దీని మరమ్మత్తుకు, అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోనకపోవడంవల్లనే కవాణాకు అట కమువు కల్గాయి ప్రభుత్వం తూరేవు నిమిత్తం గ్రాంటుచేసిన పైకమును అప్పుచేసి రేవును సరిపైన స్థితిలో పెట్టాలి"

అధ్యక్షులు శ్రీబ్రహ్మయ్యగారు మాట్లాడుతూ బందరు రేవుఅభివృద్ధి అంటే రాష్ట్రాభివృద్ధిలో భాగమేనని అన్నారు.

"ఒక అంతరం యొక్క అభివృద్ధిగా దీనిని చూడరాదు. ఈ నాడు ఎగుమతి దిగుమతుల రద్దీ ఎక్కువగా వున్నందున జల మార్గాల ద్వారా రవాణా అభివృద్ధి చేయవలసి యున్నది. ఎక్కువులు మెమోరాండాలు సంవత్సరంతో ఊరుకొనక డా ఒక కమిటీ యేర్పడి దని జరిగే వరకు ఈసమస్యమీదనిరంతరాందోళనచేస్తేనే పని జరుగుతుంది." అని అన్నారాయన.

మంత్రి శ్రీ అప్పారావుగారుకూడా బందరు రేవు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించుదామన్నారు.

వాణిజ్యమండలిఅధ్యక్షులు శ్రీ ఏం జగన్నాథరావుగారు, వార్తమెట్ట సత్యులు శ్రీ వెంకటస్వామిగారు, శ్రీ లక్ష్మణరావు ఎం ఎల్ ఏ, శ్రీ అల్లు రామారావు, శ్రీ భక్తవత్సలం, శ్రీ తుండ్ల రామలింగయ్యగార్లు మాట్లాడినారు. అందరూ రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే బందరువంటి ఓలాంటి దుస్థితికివచ్చిందనీ సత్వరమే ప్రభుత్వం కదిలి కేటాయించిన డబ్బును వ్యయంచేసి రేవు మూతపడకుండా తగుచర్యలు తీసుకోవాలని వారు కోరారు.

తీర్మానాలు

మహాసభ దిగువ తీర్మానాలు ఆమోదించింది

బందరు రేవును మూసివేయాలనే నిర్ణయాన్ని జాతీయ జనిజ వ్యాపార సంస్థ ఉపసంహరించుకోవాలి. పడవలు ప్రయాణించే ఇప్పటిదూరమును 4 మైళ్ళకు తగ్గించే విధంగా వున్నని కాలువ త్రవ్వాలి

గండివద్ద నిత్యమూ యేర్పడే మెరక తొలగించడానికిగాను బందరు రేవు కోసం కేటాయించబడిన రక్షణ డ్రెడ్జరును వెంటనే తెప్పించి పని చేయించాలి.

వాడ్డును యిప్పటి స్థానమునుండి సముద్రం వైపుకు మార్చాలనీ అందువలన రైలుఓడ్డు మార్గాలను పొరిగించాలనీ కోరాలి.

కేంద్రం గ్రాంటు 15 లక్షలు, రిజర్వునిధి 10 లక్షలు రేవు అభివృద్ధికి వెంటనే ఖర్చు చేయాలనీ ఈ నిధులను మురిగిపోనీయరాదనీ యీ పని నిర్వహణ బాధ్యత సబ్రిక్ పర్యాటక శాఖవారికి అప్పగించాలని కోరాలి.

బందరు రేవు అభివృద్ధికి జరగవలసిన కార్యక్రమం ప్రభుత్వంచేత అమలు జరిపించేందుకు 11 గురితోకూడిన కమిటీనిఎన్నుకున్నారు కమిటీలో శ్రీయుతులు మండలి కృష్ణారావు మండలి వెంకటస్వామి పెదపింగళి లక్ష్మణరావు, పిన్నమనేని కోటేశ్వరరావు ఎం జగన్నాథరావు, అల్లు రామారావు పిన్నకోట వెంకటస్వామి మాగంటి అంకినీడు, నన్నపనేని మోహనరావు, టి. వి. ఎస్ దంపతిరావు జి. యస్. రాజుగార్లు ఉన్నారు. (వి. వి)

కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో ముగ్గురు తీవ్రవాదుల్ని పోలీసులు డిటెయిన్ చేశారు.

శాస్త్రి-రాధాకృష్ణులకు నెహెన్ ఆహ్వానం

నెహెన్-శాస్త్రిల సంయుక్త ప్రకటన విడుదల

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

బర్మా విప్లవ సమితి అధ్యక్షులు జనరల్ నెహెన్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను, ప్రధానిశాస్త్రిని ఇర్రావాడి సందర్శించవలసిందిగా ఆహ్వానించారు

జనరల్ నెహెన్ భారతదేశ పర్యటన సందర్భంగా సంయుక్త ప్రకటన వెలువరించి.

జనరల్ నెహెన్ ఆహ్వానాన్ని భారత నాయకులు అంగీకరించినట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

రెండు దేశాలు అలీన విధానం వల్ల విశ్వాసం కలిగి వున్న కారణంగా ఉభయ దేశాలమధ్య సుహృద్భావసంబంధాలు బలపడ్డాయనిసంయుక్త ప్రకటన తెల్పుకున్నది.

ప్రపంచశాంతికి శాంతియుత సహజీవనం, అలీన విధానాలు ఎంతో దోహదం చేశాయని ఉభయదేశాల నాయకులు సంయుక్తప్రకటనలో పేర్కొన్నారు.

రెండు దేశాలమధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను సంయుక్త ప్రకటనలో ఉభయదేశాల నాయకులు వ్యక్తం చేశారు.

కైరాన్ హత్య రాజకీయ కారణాల వల్ల జరిగింది కాదు

శ్రీ నందా పత్రికాగోష్ఠి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

కైరాన్ హత్య రాజకీయ కారణాల వల్ల జరిగిం దనటానికి ఎట్టిఆధారాలు లేవనిహోం మంత్రి నందా పత్రికా విలేకరులతో అనధికారికంగా చెబుతూ అన్నారు.

కైరాన్‌ను హత్యచేసిన దుండగీండలను పట్టుకునేందుకు సర్వ సన్నాహాలు చేయబడ్డాయని, తీవ్ర ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన చెప్పారు.

కొంతకాలం క్రింద మెకానిక్‌నని చెప్పుకుంటూ ఒకవ్యక్తి తనవద్దకు కొంత సమాచారంతో వచ్చినమాటనిజమేనని అయితే కైరాన్ హత్యకై కుట్రజరుగుతోన్న విషయం ప్రస్తావించడంలేదని శ్రీ నందా అన్నారు.

పెద్ద నాయకులను కొందరిని హత్యచేసేందుకు కుట్ర జరుగుతున్నట్లు మెకానిక్ అడ్డు జేసిన సమాచారంలో లేదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఆ వివరాలన్ని సవివరంగా దర్శించడం తన కిష్టం లేదని శ్రీ నందా చెప్పారు.

అమెకానిక్‌కు తాను ఉన్నతపోలీసు అధికారులతో గల సంబంధాలు ఏర్పరచివెంటనేదర్యాప్తుకు ఏర్పాట్లుచేశానని ఆయనతెల్పారు కుట్రదారులు మాట్లాడుకుంటున్న భావ తనకు తెలియదని ఆ మెకానిక్ ఇచ్చిన స్టేట్‌మెంటు తాను ఇటీవల చూశానని కేంద్ర హోంమంత్రి చెప్పారు.

కైరాన్ హత్యకై కుట్ర జరుగుతున్నట్లు ముందుగా తమకు సూచనగానైనా తెలియదని శ్రీ నందా అన్నారు

భారత-సోవియట్ సంస్కృతీ సంఘ గుంటూరుజిల్లా సభలు

బాపట్లలో 14 వ తేదీన

బాపట్ల ఫిబ్రవరి 11

భారత-సోవియట్ సంస్కృతీ సంఘం గుంటూరుజిల్లా శాఖసభలు ఫిబ్రవరి 14 న బాపట్ల టవున్‌హాలు ఓపెన్ డియేటర్‌లో జరుగుతాయి ఆ ఉదయం 10 గంటలకు మహాసభ ప్రారంభమవుతుంది.

మహాసభకు శ్రీ సింగరాజు నాగభూషణరావు (తాలూకా సంఘ అధ్యక్షులు) గారు అధ్యక్షత వహిస్తారు రష్యన్ సంస్కృతి శాఖ అధికారి శ్రీ లియో జుమెన్‌కోవ్‌గారు సభను ప్రారంభిస్తారు ఆంధ్రరాష్ట్ర సంఘ కార్యదర్శి ప్రదేశ్ కమ్యూనిస్టునాయకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రధానోపన్యాసం చేస్తారు

ఈసందర్భంగా "మాటామీ రచయిత శ్రీ సుందర సత్యనారాయణగారికి సన్మానం జరుగుతుంది భారత-సోవియట్ సహకార సాహిత్య ప్రదర్శనాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీ మతి వీరమాచినేని విమలాదేవి ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమవుతుంది

సాయంకాలం 5 గంటలకు జరిగే బహిరంగ సభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు శ్రీ సుందర సత్యనారాయణ శ్రీ లియోజుమెన్‌కోవ్, శ్రీ పి వి కె రావులాంటి ప్రసంగిస్తారు

రాత్రి 8 గంటలకు సోవియట్ చిత్ర ప్రదర్శనం, వైజ్ఞానిక ప్రదర్శనం వుంటుంది

రాత్రి 10 గంటలకు టౌన్‌హాలు వజ్రోత్సవ నాటక ప్రదర్శన వుంటుంది.

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడిని ప్రభుత్వం ఖండించాలి

విజయవాడ, ఫిబ్రవరి 10

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడిని భారత ప్రభుత్వం ఖండించాలని కోరుతూ కష్టాకిలో యువజన సంఘ కన్వీనింగ్ కమిటీ తీర్మానించింది

ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం విజయవాడలో కృష్ణాజిల్లా యువజనసంఘ కన్వీనర్ గుక మిటీ సమావేశం జరిగింది. సమావేశానికి శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు సమావేశంలో జిల్లాకార్యకర్తల సమావేశ అనంతరం గత 10 రోజులుగా జరిగిన కార్యక్రమం సమీక్ష చేయబడింది.

యువకుల్లో సంఘటితము కావాలన్న, విద్యా పైజ్ఞానికాభివృద్ధి పెరగాలన్న ఆరోగ్యకర వాతావరణం వ్యాపించి వి. ఈ సందర్భంగా ఇటీవల దివితాలూకా యువజనసంఘ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయబడింది ఈ తాలూకాలోనే యార్లగడ్డ ప్రాంతీయ ఆటల పోటీలలో ప్రోత్సాహకరంగా పాల్గొన్నారు.

వెంటనే దుర్గాలాంటి ఆటల పోటీలు, కార్యకర్తల సమావేశాలు ఏర్పాటుచేయాలనే ఉత్సాహం అనేక గ్రామాయువకులలో పెల్లుబికుతూందని కార్యకర్తలు వివరించారు. తమ జిల్లా కార్యకర్తల సమావేశ కార్యక్రమం జయప్రదమవుతుందనే ఆశ అందరిలో వ్యక్తమవుతుంది.

పెరిగిన ప్రయాణీకులను గమనించి బస్సులు అధికంచేసి వేళకు నడిపి సౌకర్యం కలుగజేసువలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

దివి తాలూకా యువజన సంఘ నిర్ణయాలు

యార్లగడ్డ ఫిబ్రవరి 10

కృష్ణాజిల్లా దివి తాలూకా యువజన సంఘ కార్యకర్తల సమావేశం నిన్న యిక్కడ శ్రీ కంరంనేని అయ్యగారు రామయ్యగారు అధ్యక్షతను జరిగింది సమావేశానికి తాలూకాలోని అన్ని ప్రాంతాలనుండి 24 మంది కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశంలో తొలుత జిల్లా యువజన నాయకులు శ్రీ తుమ్మగంటి నాగేశ్వరరావుగారు యువజన సంఘాలను తిరిగి కదలించాల్సిన అవసరతను గురించి వివరించారు తరువాత జిల్లా కన్వీనరు శ్రీ కొల్లి నాగేశ్వరరావుగారు యువజనసంఘాల పాత్రను గురించి రాష్ట్రజిల్లా సమావేశాల నిర్ణయాలను గురించి వివరించారు.

తరువాత తాలూకా యువజన నాయకులు శ్రీ చంద్ర ప్రసాద్ తాలూకాలో సంఘ విస్తరణాన్ని గురించి యువజన సంఘం, యూనిక్టలు మధ్య భేదాన్ని తెలిసి యువజన సంఘాలు అగ్రగామిగా ఉండి యూనిక్టలను ఎలా నడిపించాలో వివరించారు, ఆ మేరకు ఇటీవలి కాలో నిర్వహించవలసిన కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు తర్వాతఅంతర కార్యక్రమం ఆమోదించబడింది.

సమావేశంలో తాలూకాలో కనీసం 10 యూనిక్టలనైనా ఆదర్శప్రాయంగా నిర్వహించాలనీ, 1200 యువజన సంఘ సభ్యత్వం చేర్పించాలనీ యువజన సభ్యులకు 30డబ్బాలు చేర్చాలనీ, మరో మూడు తమాషా విద్యా శేంద్రాలు నిర్వహించాలనీ సాంస్కృతిక రంగాన్ని అభివృద్ధిచేయాలనీ చేపనిలో యువజనోత్సవాలు నిర్వహించాలనీ తీర్మానించారు

హరిజనోద్యమానికి నిర్ణయిస్తూ ప్రభుత్వము చేసిన నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రభుత్వం వెంటనే త్రిభాషా సూత్రాన్ని అమలు జరపాలనీ, కేంద్ర సర్వీస్‌కమిషన్ పరీక్షలు ఇంగ్లీషులోను జరపాలని తీర్మానించారు

అనంతరం మహాసభ జరిగేలోగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి శ్రీ మాలెంపాటి చంద్రశేఖర అజాద్ కన్వీనరుగా 15 మందితో కూడిన ఒక కమిటీ ఎన్నుకో బడింది.

గబ్బెట కమ్యూనిస్టు శాఖ సమావేశం

గబ్బెట, ఫిబ్రవరి 1

వరంగల్‌జిల్లా జనగామ తాలూకా గబ్బెట గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం దుర్వ రామస్వామి అధ్యక్షతన సమావేశమై శ్రీయుతులు కుమ్మరి రామస్వామి, శ్రీ దుర్వ రామస్వామి వక్తలుగా విచ్చేసి, ఇంకా పరిసయ్య, పోశమల్లు పేలయ్య, జేరిగెల ఆశయ్య, పురిరాంనర్సయ్యలతో గ్రామకమ్యూనిస్టుకమిటీని ఎన్నుకొన్నారు.

పార్టీ సభ్యత్వ పునరుద్ధరణకు రైతు సంఘ, వ్యవసాయ కూలీసంఘ సభ్యత్వాలు చేర్పించుటకు కదలాలని నిర్ణయం తీసుకొన్నారు.

ఈ సమావేశానికి తాలూకా సమితి కార్యదర్శి శ్రీ జి. మోహన్‌రెడ్డిగారు హాజరై జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలతోపాటు రాష్ట్ర, కేంద్ర మహాసభలను గురించి నివేదించారు. మొత్తం సభ్యులు, 30 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బిటిన్ రాణి భర్త డ్యూక్ ఆఫ్ ఎడింబరో మార్చి నెలలో నేపాల్ సందర్శిస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీనిధికి:

తూర్పు విప్పరులో వాగ్దానం రు 1300 రు 600 వసూలు

తూర్పు విప్పరు, ఫిబ్రవరి 10

తణుకుతాలూకా తూర్పు విప్పరులో కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్ళ సందర్భంలో జిల్లా సమితి కార్యవర సభ్యుడు శ్రీ మద్దాల వెంకటస్వామి నాయకత్వాన తూర్పువిప్పరు పంచాయతీబోర్డు వైస్ ప్రెసిడెంట్ శ్రీ అంబటి సత్యం గ్రామ పార్టీ కార్యదర్శి శ్రీ మనరం వెంకట్రావు పార్టీ సభ్యుడు పుతని కృష్ణమూర్తి గుడిమెట్ల బసవయ్య తమ్మిశెట్టి వెంకన్న, నడికట్ల సద్దయ్య గుడిమెట్ల అన్నమ్మ మొదలగు వారుఒక దళంగాఏర్పడి గ్రామంలో 800 మందిని వ్రతియించటికి తిరిగి చూచారు, వారందరు ఎన్ని యిబ్బందులు ఉన్నా ఆదిగినదే తడవుగా మొత్తం రు 1300 రూపాయల వాగ్దానాలు చేసినారు. రు. 600 లు వసూలు అయినవి అత్యంత ఆదరాభిమానాలతో ప్రజలు విరాళాలు ఇచ్చారు.

పార్టీ విడిపోవటం గురించి కొంత మంది పార్టీమిత్రులు ప్రశ్నించారు. వారికి విచ్చిన్నవాదులను గురించి వివరంగా చెప్పి ఇడిచి ప్రజలు పార్టీపట్ల చూపిన ఆదరాభిమానాలవల్ల పార్టీ సభ్యులలో చాలా ఉత్సాహం వచ్చింది.

శ్రీ గండ్రేటి నరసింహారావు స్మారకసభ

నర్సాపు గోదావరిజిల్లా తూర్పు విప్పర్రు గ్రామంలో శ్రీ గండ్రేటి నరసింహారావు వర్ధంతి సభ జరిగింది. శ్రీమతి వీరమాచినేని విమలాదేవి అందా ప్రతిష్ఠానం జరిపారు

అర్ధరాత్రి 9వ గంటలకు ఆకేటి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. కవర్తి శ్రీమతి వీరమాచినేని విమలాదేవి (ఎం పి.) శ్రీ దంకా సత్యనారాయణ ఎ. ఎల్ ఏ. గారలు పాల్గొని మహాసభ జరిపారు పోటీపార్టీ విచ్చిన్నవాదులు, వారి రాజకీయాలు, వారు ప్రజలకు ఎలా దూరమవుతున్నదీ వివరంగా తెలిపారు.

అనంతరం ఏ పరిస్థితులలో జనిపోయారో సభాధ్యక్షులు వివరించారు జిలాసమితి కార్యవరసభ్యులు శ్రీ మద్దాల వెంకటస్వామి దారలందరకు ధన్యవాదాలర్పించారు.

తదుపరి పోటీపార్టీవారి అరెస్టులనుఖండిస్తూ వారిని వెంటనే విడుదలచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడింది.

రాజమండ్రివద్ద గోదావరి నదిపైన రోడ్డు రైలు బ్రిడ్జిని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్మించవలసినదిగా తీర్మానం ఆమోదించబడింది.

నందిగామ రిక్షా డ్రైవర్ల యూనియన్

నందిగామ ఫిబ్రవరి 10

కృష్ణాజిల్లా నందిగామ రిక్షా డ్రైవర్ల సమావేశం ఇటీవల జరిగింది. నందిగామలో ఉన్న 45 మందిలోనూ సభకు 42 మంది హాజరయ్యారు సభకు మహబూబ్ జానీగారు అధ్యక్షత వహించారు. శ్రీసేక్ బాలాత్మజి జాగా కార్యకర్తల్ని ఎన్నుకొన్నారు సభ్యులు: బెంజిమన్, గుమనారం లాలాసాహెబ్ నారాయణ ఇబ్రహీం, జీవరత్నం, ఆదంగార్లు.

వివరించారు.

తరువాత తాలూకా యువజన నాయకులు శ్రీ చంద్ర ప్రసాద్ తాలూకాలో సంఘ విస్తరణాన్ని గురించి యువజన సంఘం, యూనిక్టల మధ్య భేదాన్ని తెలిసి యువజన సంఘాలు అగ్రగామిగా ఉండి యూనిక్టలను ఎలా నడిపించాలో వివరించారు, ఆ మేరకు ఇటీవలి కాలో నిర్వహించవలసిన కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు తర్వాతఅంతర కార్యక్రమం ఆమోదించబడింది.

సమావేశంలో తాలూకాలో కనీసం 10 యూనిక్టలనైనా ఆదర్శప్రాయంగా నిర్వహించాలనీ, 1200 యువజన సంఘ సభ్యత్వం చేర్పించాలనీ యువజన సభ్యులకు 30డబ్బాలు చేర్చాలనీ, మరో మూడు తమాషా విద్యా శేంద్రాలు నిర్వహించాలనీ సాంస్కృతిక రంగాన్ని అభివృద్ధిచేయాలనీ చేపనిలో యువజనోత్సవాలు నిర్వహించాలనీ తీర్మానించారు

హరిజనోద్యమానికి నిర్ణయిస్తూ ప్రభుత్వము చేసిన నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రభుత్వం వెంటనే త్రిభాషా సూత్రాన్ని అమలు జరపాలనీ, కేంద్ర సర్వీస్‌కమిషన్ పరీక్షలు ఇంగ్లీషులోను జరపాలని తీర్మానించారు

అనంతరం మహాసభ జరిగేలోగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి శ్రీ మాలెంపాటి చంద్రశేఖర అజాద్ కన్వీనరుగా 15 మందితో కూడిన ఒక కమిటీ ఎన్నుకో బడింది.

దొంగ నిల్వదారులకు బీహారు ప్రభుత్వం లొంగుబాటు

పాట్నా, ఫిబ్రవరి 12

అధికంగా పంటపండినా బీహారులో ఆహారపరిస్థితి మరింత అధ్వాన్నంగావుంది. కొత్తపంటవచ్చినందువల్ల ధరలు అదుపులోకి వస్తాయని ప్రజలు ప్రభుత్వం అనుకోవడం నిష్ప్రయోజనము అని రుజువయింది పంటకాలంలోనే ఆహార ఈ దాన్యాల ధరలు ఎక్కువగా వడం ప్రజలలో భీతావహం కలుగడానికి కారణ భూతమైంది.

ఒక వ్రక్క ప్రజలు అధిక ధరలవల్ల నలిగి పోతూవు వే వారి దురవస్థానికి తగ్గట్టూ ప్రభుత్వం చౌక డిపోలద్వారా ఆహార దాన్యాల ధరలను అధికం చేసింది ఆహార దాన్యాలను దొంగనిల్వ చేసినవారు, లాభాపేక్ష వదూ యి తవరకూ కృత్రిమంగా ధరల పెంపకానికి కారకులయ్యారు కాని యిప్పుడు ఆహార దాన్యాల ధరలను 40 శాతం వరకు పెంచడంతో ప్రభుత్వం గూడా ఆ దొంగనిల్వ దారులకు తోడయింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న యీ కతినధర్మ వల్ల ధరలు తగ్గించేటందుకు యే దర్శ తీసుకోవడం యిష్టంలేదని సులభంగా తెలిసిపోతున్నది దొంగనిల్వదారులతో లాలూచీయే యీ ప్రభుత్వ విధానమే యీ ఆహార సంక్షోభానికి మూలకారణం. ఆహార సమస్యను పరిష్కరించవలసిందిగా కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం గట్టిగా హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం నిల్వదారులతో లాలూచీ తత్వంలోవుంది.

సుబ్రహ్మణ్యం సలహా

ఇటీవల బీహార్ పర్యటన సందర్భంలో ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వ్యాపారుల మీద సమితంగా ఆధారపడడాన్ని వ్యతిరేకిస్తూ దాన్యపైన ఆహార పరిష్కార విధానాన్ని అమలు జరపవలసిందిగా హెచ్చరించారు రాష్ట్రంలో ఎటువంటి క్లిష్టపరిస్థితినైనా ఎదుర్కొనడానికి తగినట్లుగా ఆహార దాన్యాలను నిల్వచేయాలని ఆయన సలహా ఇచ్చారు. ఆయన సలహావల్ల రాష్ట్ర ప్రభుత్వ విధానంలో యేటువంటి మార్పు జరుగకపోగా నిల్వదారులకు సహకరించేప్రభుత్వ విధానానికితోడ్పడింది

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ఆహార దాన్యాలతో వ్యాపారానికి ఆహార ధరల పెంపుతో అదుపులోపెట్టడానికి వ్యతిరేకంగా వ్యవహరించినదని, వ్యాపారులకు సాటిలేని వ్యాపార స్వేచ్ఛను కలిగించిన వెన్నవచ్చు ఈ విధానం మీద ఎటువంటి మార్పును చేయనేకపోయింది

కేంద్ర ప్రభుత్వ వత్తిడి మీద లక్ష టన్నుల నియ్యాన్ని నిల్వచేయాలని నిశ్చయించుకొంది కాని యీగొడ్డి నిల్వచేయాలన్న నిశ్చయం ప్రభుత్వానికి నిల్వదారులతో వున్న లాలూచీ తత్వ వల్ల విఫలమయింది.

అధికారుల లెక్కలప్రకారం రాష్ట్రప్రభుత్వం 18 వేల టన్నుల నియ్యాన్ని, దాన్యాన్ని నిల్వచేయగలిగింది.

పూర్తి విఫలం

ఇటీవలి గా ప్రస్తుత విధానం కొనసాగితే లక్షటన్నుల దాన్యం నిల్వచేయడానికి మార్గం లేదు దాన్యనిల్వదారులతో పెద్ద పెద్ద వర్తకసాయదారులతో లాలూచీతత్వం వున్నందున నిల్వచేయడానికి ప్రభుత్వం అనుమతి తెలుపుతున్నదని వృత్తమౌతుంది. ఈ అనుమతే ధాన్యసేకరణ విఫల కారణం అయి ది.

నిర్ణీత ధరకు విక్రయం జరపనిది దాన్య మార్కెట్లకు వచ్చే రావడంతోనే ప్రభుత్వం నియ్యం మిల్లులమీద, టోకు వ్యాపారస్థులమీద పన్ను విధించింది. నిర్ణీత ధరకు వ్యాపారులు పదవున్న నివిలలో 50 శాతం ప్రభుత్వానికి అమ్మాలా చేసింది.

దీనివల్ల ప్రభుత్వం వ్యాపారులకు లొంగిపోయి పన్నుల విధింపును రద్దుచేసువలసి వచ్చింది పరిణామగా దాన్య సేకరణకు తీరని నష్టంకలిగింది. ఇప్పుడు వ్యాపారులకు యిచ్చిన పన్ను తగ్గింపును మిల్లుకు కూడా యివ్వవలసిందని వత్తిడి తెస్తున్నారు.

రాష్ట్రంలో వున్న నియ్యపు మిల్లులలో దాన్యం నిలకచేసినందువల్ల మిల్లు యజమానులు కృత్రిమ ఆహార సంక్షోభాన్ని కలుగచేశారు.

కృత్రిమ ఆహార సంక్షోభంవల్ల పన్నులు తగింపు ఎత్తయం ప్రభుత్వం ఆలోచించవలసి వచ్చింది ఆహార మంత్రి, పీటి పాండల మంత్రి చీఫ్ సెక్రటరీ డివలెప్‌మెంటు కమిషనర్ మొదలగువారితో యీ విషయం పరిశీలనకు ఒక సంఘాన్ని వేయవలసివచ్చింది ఈ సంఘం వారికివన్ను మినహాయింపుకు సిఫార్సు చేసింది.

విమర్శలు

మిలు సుమామూలకు అనుకూలంగా, ఎన్ను రద్దు చేయడానికి వీలుగా యీ కమిటీ సిఫార్సుచేస్తుందని అధికారవర్గాలుచూచించారు

ప్రముఖ కాంగ్రెసు నాయకులతో చాటు అన్ని ఎత్తివేయడం యీ విధానం ఆహారసంక్షోభానికి కారణమని అందించారు.

దాన్‌ఖాద్ బహిరంగసభలో మాట్లాడుతూ పెద్దవ్యాపారులూ, దొంగనిల్వదారులు యీ ఆహార సంక్షోభానికి కారణమనీ అలాంటి దానికి యీ విధమైన అవకాశాలు కల్గి దడ ఆశ్చర్యకరమనీ, నేడు రక్షణ చట్టంక్రింద వారిమీద గట్టిదర్యాప్తు తీసుకోవాలనీ అవసరమైతే సత్యాగ్రహం ద్వారా ఆహార దాన్యాలను బయటికి లాగాలనీ శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు

రాంబ్యూర్‌జిల్లా పొరవంపు అధ్యక్షుడు, ప్రముఖ కాంగ్రెసు నాయకుడూ అయిన శ్రీ జాగేశ్వర్ మందాల్ మాట్లాడుతూ నిలకడనే ప్రభుత్వ ఆహారవిధానమే ఈ ఆహార దాన్య కొరతకు కారణమని, ప్రభుత్వ విధానాలను విమర్శించుతూ మాట్లాడారు

ప్రభుత్వం, మిల్లర్లు, టోకు వ్యాపారులు నిల్వచేసిన దాన్యంమీద మొదటి 25 శాతం పన్ను చేసిందని, దానిని 50 శాతం వరకు పెంచిందని తరువాత పూర్తిగా రద్దు చేసిందనీ ఆయన అన్నారు ఈ మార్పులన్నీ ఉత్పత్తిదారుమండి మార్కెట్టువరకు వచ్చే దాన్యాన్ని తప్పకోవడం పట్టివినాయనీ ఆయన అన్నారు.

వ్యాపారుల మినహాయింపు

నియ్యం, దాన్యంపైవేసిన పన్నులనుటోకు వ్యాపారులకు మినహాయించడం, 40 శాతం ప్రభుత్వ ఆహార దాన్యాల ధరలను పెంచడం ప్రజలను మరింత అధ్వాన్న పరిస్థితిలో వుంచింది రాష్ట్రమంతటా ధరలు పెరిగినందువల్ల పరిస్థితి భయంకరంగా మారింది.

వివిధప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ప్రకారం మిల్లు యజమానులు నిల్వలలో 50 శాతం దాన్యం అయ్యేవస్తును పరిస్థితి మామూలుగా వుందనీ అన్నారు

అయితే పన్ను రద్దు చేయడంతో పరిస్థితి మరింత అధ్వాన్నం అయింది. వ్యాపారులు యీ పరిస్థితిని దాగా ఉపయోగ పెట్టుకొన్నారు. పేలబన్నులు దాన్యంకొని మరుగు ప్రదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని అదుపులో పెటడానికి ప్రభుత్వం యెలాంటిదర్శ తీసుకోవడం లేదు

రాంచీ డివ్యూటీకమిషనర్ ఇటీవల మాట్లాడుతూ వ్యాపారుల శత్రుత్వ విధానం వల్ల ఆహార కొరత యేర్పడిందనీ నిల్వలలోనుండి వల్ల పరిస్థితి ప్రమాదకరంగా వున్నా యని, 7000 క్వింటాళ్ళ నియ్యంకంటే జిలాలో యెక్కువలేదని యీ నియ్యం కొద్దిరోజులే సరిపోతాయని తెలియచేశారు

భయంకర పరిస్థితి

యోగిహర్‌జిల్లాలో పరిస్థితి భయంకరంగా వుందనీ ఆ జిల్లాకాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఆహారపరిస్థితి అధ్వాన్నంగా వుందనీ తన భయాందోళనను వెల్లడిస్తూ దీనికి ప్రభుత్వమే కారణమని అన్నారు. 40 శాతం దాన్యం ధరలను పెంచడం ప్రభుత్వపు "పిచ్చితనం"గా వర్ణించారు

మార్కెట్టులో ఆ ధరలు అధికం అవుతున్నప్పుడు, చౌక డి

రేడియో

ఆదివారం, ఫిబ్రవరి 14
శక 1886 మాఘ 25

విజయవాడ

347.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-40 అం వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె వా; 7-15 సంగీత శిక్షణ, 7-30 'అమర వాణి', 7-45 యువజనంగేర్ 8 0 అం వా; 8-15 ప్రాంజలి, 8-30 'పాలవెల్లి'; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 మహేంద్రవాడ భావన్న శ్రావ్య: 1-00 హై రిలే; 1-40 హిం. వా: 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

3-00 హైదరాబాద్‌వలె: 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా: 6-15 వస్తుతాళం: 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు 7-30 ఫిల్మ్ సంగీత: 7-45 వీణ 8-55 వస్తుతాళం 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున, 9-25 విరామ సంగీతం: 9-30 వాద్య సరిదయం, 9-45 లలిత సంగీతము, 10-00 మహేంద్రవాడ భావన్నశ్రావ్య: 10-30 అం.వా: 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా, 7-15 సంకీర్తన - భక్తి పాటలు: 7-30 'అమర వాణి, 7-45 ఖయాల్, 8-00 అం వా, 8-15 లలిత సంగీతం: 8-30 మరాటీ శ్రోతలకు 9-00 వాతావరణ సూచన, బిబ్బో కేలియే, 9-30 కన్నడ శ్రోతలకు, 10-00 హిందీలో కదంబకార్యక్రమం: 11-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్: 1-00 తెలుగు కార్యక్రమం: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణసూచన, ప్రాదేశిక మరాఠీ సంగీత్: 2-10 ఉ వా: 2-20 వాల వినోదం: 3-00 మృత్యులేఖ - నాటిక. 4 00 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 వస్తుతాళము: 6-20 హై ని వలె: 7-00 తె వా: 7-15 హై. ని. వలె: 7-30 నగర శ్రోతలకు: 8-00 ఆంగ్ల ప్రసంగం- స్వామీ దిదానందజీ: 8-10 విరామ సంగీతం: 8-15 చిత్రసీమ: 8-45 ఉర్దూ ప్రసంగం, 8-55 వస్తుతాళం, 9-00 అం.వా' 9-15 ఉ. వా: 9-30 ఖయాల్: 9-45 ఉర్దూలో కార్యక్రమం: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 8-30 వరకు

39.42 మీ (3855 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె: 7-45 సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 3 30 ఎ. అర్. భజన. 9-30 సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హై ఎ. వలె: 2-10 తె ఎ. నారాయణస్వామి: 2-20 హై ఎ వలె: 4-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు, 7-0 తె వా: 7-15 గ్రామస్థులకు 7-30 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు: 8-00 హై. ఎ. వలె: 8-45 ఎస్. గోపాల రత్నం: 8-55 హై ఎ వలె: 9-15 లంగ్లమున: 9-30 సంగీతామృతం: 10-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-40 అం. వా: 8-45 మంగళ గానం 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి: 7-30 వయోలిన్- లియ విద్వాంసులు. 8-00 అం. వా: 8-15 టి. రుక్మిణి. 9-15 ప్రసార సమాప్తి.

4190 మీ (7160 కిలోసై.)

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు. 11-30 భజారంగం: 12-00 హామునా: 12-30 సూర్య కాంతి 1-00 వాద్యగోష్ఠి: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 'పాపామలర్': 3-00 వేణువు. 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ.ఎ.వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు: వాణిజ్య కార్యక్రమ (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ: (తమిళం) 6-35 డి. వి వాసుదేవన్: 7-00 తె. వా: 7-15 క్లారినెట్: 7-30 తమిళ ప్రసంగం 8.30 వీణ, 8-55 వస్తుతాళం, 9-00 అం. వా 9-15 ఆంగ్లమున: 9-30 పాశ్చాత్య సంగీతం: 10 30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

కృష్ణాజిల్లా గంపలగూడెం, జిల్లావిద్య మున్నతి పాఠశాల పూర్వవిద్యార్థి సంఘ వార్షికోత్సవము ఈ మార్చి నెలలో జరుగుతుంది. పూర్వ విద్యార్థులందరూ మార్చిలోపల సభ్యత్వ రుసుము ఒక రూపాయిని మనియార్డరుదా, రా యటం సభ్యులుగా చేరగోరుతున్నాము. శ్రీ కె. విశ్వనాథరావుగారు కోరుతున్నారు.

ప్రచ్ఛన్న యుద్ధం-ప్రపంచ దారిద్ర్యం

తటస్థ విధానమే మానవజాతి మనుగడకు ముఖ్యమని తత్వవేత్త రస్సెల్ ఉద్ఘాటన

ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగినంత కాలం ప్రపంచ ప్రజలలో అత్యధికభాగం దరిద్రంలో కొట్టుకులాడక తప్పదు ప్రాక్పశ్చిమ దేశాల మధ్య సాగుతున్న మర్షణ, దాని వెంటనంటి సాగుతున్న ఆయుధపోటీపరిణామం మానవజాతి తుడుచుకుపోయే ప్రమాదం ఆటుండగా మానవజాతిలో అత్యధికభాగం ఆహారలేమి, అంటు రోగాలతో ఎన్నెన్నో కష్టాలకు గురి అవుతాయి

ఈ నాడు ఆయుధపోటీని అంతం పొందించడమూ, వనుదైక ప్రభుత్వంద్వారా అభివృద్ధి పథకాలను సాగించడమూ - ఈ రెండూ అతి ప్రధానమయినవిగా భావిస్తున్నాను ఈ రెండునమస్యలకి పరస్పర సన్నిహితసంబంధం వుంది ప్రాక్పశ్చిమాల మధ్య మర్షణ పరిష్కారమే ఆయుధపోటీ అంతం అయితేతప్ప అభివృద్ధిప్రయత్నాలు నామమాత్రంగానే ఉంటాయి చాలవు. జనాభా బాగా పెరగడమూ, వనరులు కృంగడమూ మూలంగా ఇటీవల ఏడాదికేడాదికి ఆకలి, ఆనారోగ్యం అంతకంతకు పెద్ద సమస్యలు వృద్ధిస్తున్నాయి.

తటస్థత ప్రాముఖ్యం

ఈ అభిప్రాయంతోనే మానవజాతి మనుగడకూ, మానవజాతిలో అత్యధికభాగం సామాజికంగా వృద్ధిపొందడానికీ తటస్థ విధానం చాల ముఖ్యమైన విధానంగా భావిస్తున్నాను కాని, ఏదోఒక కూటమికి చెందిన దేశాలు తమ దేశ ప్రజలకు ఆర్థిక, సామాజిక అభివృద్ధి కలిగిస్తున్నా అని ప్రచ్ఛన్న యుద్ధపర్యవసానం కొనసాగిస్తూనే వున్నాయి గనక పరోక్షంగాజీవితం దుర్భరంకావడానికీ, ప్రమాదభరితం కావడానికీ ప్రయత్నిస్తున్నాయనాలి

ఏ ఒక్కరికీకూడా ఉపయోగకరంకాని రీతిగా మన గోళంలోని పారిశ్రామికసంపదను దుర్వినియోగంచేస్తూ, పోటీపడుతున్న రెండుకూటాలు ఉన్నంత కాలమూ, శాంతి పొభాగ్యాలు వట్టి భ్రమలుగానే వుంటాయి.

ఆయుధపోటీలో వినియోగ పడుతున్న మానవులనూ, పదార్థాలనూ విలువకట్టి దాని ఫలితం ఐదుగు దేశాలమీద ఎట్లుంటుందో చూసింద ప్రయత్నిస్తాను. ప్రస్తుతం ప్రపంచం మొత్తంమీద ఏటా 14000 కోట్ల డాలర్లు ఆయుధాలకై వ్యయమవుతూంది. అంటే రోజుకి 40 కోట్ల డాలర్లు, గంటకు 160లక్షల డాలర్లు వ్యయమవుతూం దన్నమాట.

దాటుమాటుగా చేసే ఖర్చులు బోలెడన్ని వుంటాయి. అవి ఈ లెక్కలలోకి చేరలేదు పైకివేసేఖర్చుల దుర్వినియోగాలకన్న అరహస్య ఖర్చులవలని నష్టం తక్కువేం కాదు. ఉన్న వనరుల్ని అనవసరపుపనులకు వ్యయపరచడం, నూనె వత్తిరాల వరకు వాటిని ఖరీ చేసియ్యడం. అత్యవసరమైన శ్రమశక్తినీ, యంత్రములనూ, పదార్థాలనూ నిర్మాణకంగాగాక, ఆయుధ పోటీలో ఖర్చు చేయ్యడం - ఇవన్నీ ఎంతెంత దవం దుర్వ్యయం చేసినకన్న ఎక్కువ నష్టాన్నే కలిగిస్తాయి.

ధనాన్ని దుర్వ్యయం చేసినకొద్దీ, వాని మనవమాగించి పరిష్కరించడంవలసిన సమస్యలు పెరిగిపోతాయి. భవిష్యత్తులో వానిని పరిష్కరించడం ఎంతో నష్టకష్టాలతో కూడినపని అవుతుంది. ఈనాడు ఆయుధాలపోటీలో వ్యయమవుతున్న సొమ్ము ఐదుగు దేశాలన్నింటి జాతీయాదాయాల మొత్తాన్నిమించిపోయింది. ప్రపంచ దేశాలన్నింటినుంచీ ఎసుమతులు అవుతున్న సరుకుల మొత్తం విలువను మించిపోతూంది. ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాల జాతీయాదాయాల మొత్తంకన్న అది ఎక్కువ. ఆయుధ స్టాక్పైలింగ్ 6 కోట్లకన్న ఎక్కువ మందే పనిచేస్తున్నారు.

ఇంత భయానకంగా ఆయుధాలకు పెద్ద పెట్టడానికి కారణాలను పరిశీలిందబోయి నప్పుడు, దాగా అభివృద్ధి పొందిన దేశాలే తమకున్న వనరుల్ని దుర్వ్యయం చేస్తున్నాయనీ, ఒక అర్థం పర్థం లేకుండా వ్యయం చేస్తున్నాయనీ కనబడుతుంది. ఆయుధాలకయ్యే మొత్తం ఖర్చులో 85 శాతం ఏడు దేశాల వలన జరుగుతూంది. కెనడా, నైజీరియా, ఫ్రాన్సు జర్మనీ, యుగోస్లావియా, అమెరికా సోవియట్.

మానవజాతిలో అత్యధికభాగం నివసిస్తున్న ఐదుగుదేశాలు పారిశ్రామికదేశాలు చేస్తున్న ఖర్చులో వందోవంతు మాత్రమే ఆయుధాల కోసం వ్యయపరస్తున్నాయి. అమెరికా ఆయుధాలఖర్చు 5 వేల కోట్లడాలర్లు అంటే ప్రపంచం మొత్తం ఖర్చులో 85 శాతం అన్నమాట

పైగా, ఉత్పత్తికై పెట్టుబడి పెట్టడానికి వినియోగపడే అమూల్యమయిన వనరుల్ని పైనిక వ్యయానికి వినియోగం చేసేస్తున్నారు. ఇందనాలు, వెల్లుడు, వేడి కలిగించే వనరుల్ని దుర్వ్యయం చేయకపోతే పరిశ్రమలు ఏర్పడని దేశాలకు ఎంతో ఉపయోగపడతాయి.

ఖర్చులను పోల్చి చూస్తే ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పవచ్చు. బ్రిటిష్ విమానవాహకనౌక ఒక్కొక్కటి 6 కో. 50 ల. పౌనుదుంటుంది. ఈ జిప్టులో ప్రతి ఒక్కరికీ మంచినీళ్ళు త్రాగడానికి సరఫరా చేయాలంటే నాలుగుకోట్ల పౌనులు ఖర్చు అవుతుంది. అదేపాటి డబ్బు వ్యయపరస్తే 900 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను స్థాపించవచ్చు. అట్లాస్ రాకెట్ ఆయుధం ఒక్కొక్కటి 3 కోట్ల డాలర్లు అవుతుంది. అమొత్తం ఖర్చు పెడితే ఏడాదికి 50-70 వేల టన్నుల ఎరువులను తయారు చేయగల నైట్రోజన్ ఎరువుల ఫ్యాక్టరీ ఒకటి కట్టవచ్చు.

ఆయుధాలకోసం ఖర్చుచేస్తున్న ఆ ద్రవ్యాన్ని పెట్టుబడులకుగాను వినియోగించ గలిగితే దానివలన ప్రయోజనాలు చాలా ఎక్కువ వుంటాయి. బ్రిటన్ ఖర్చుచేస్తున్న 140 కోట్ల పౌనుల్ని పెట్టుబడులకే ఖర్చుచేస్తే అంతకు పదింతలు ఉపయోగకరంగా వుంటుంది

ప్రపంచ విఖ్యాత తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ప్రచ్ఛన్నయుద్ధమూ, ఆయుధాల పోటీ నేడు మానవ జీవితాన్ని ఎటువంటి ప్రమాద భరితమయిన మార్గానికి ఈడుస్తున్నాయో వివరిస్తూ మానవ జాతి మనుగడకూ, సామాజికాభివృద్ధికి తటస్థ విధానమే పరమావశ్యకమని ఈ వ్యాసంలో వివరిస్తున్నారు.

ఇల్లా చెప్పడానికి ఐదుగు యింకా నిర్దిష్టంగా చూపించాలంటే ఒక్క పోలారిస్ రాకెట్ ఖర్చుతో నాలుగు విశ్వవిద్యాలయాల్ని నెలకొల్పవచ్చు ఒక్క ఏ - బాంబరు కయ్యే ఖర్చుతో ఏడు వెకండరీ పాఠశాలల్ని పెట్టవచ్చు ఒక టి ఎస్. ఆర్-2 ఆయుధ ఆధునిక హోవిత్రబళకు సమానం ఒక రాకెట్ విధ్వంసక రాకెట్ ఖర్చుతో లక్ష ట్రాక్టర్లు వస్తాయి

ఇటీవల విన్స్టాన్ స్మిత్ ఒక పెనియన్ సమావేశంలో ఇలాచెప్పారు "మనం ఒకవేపున అభివృద్ధి పొందని దేశాలలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం, ఆర్థికంగావానికి సాయమూ చేస్తున్నాము కాని, అవి ఉత్పత్తి చేసిన సరుకుల యెడ పక్షపాతంతో ఖరీదు తీర్చదర్యాలు తీసుకొంటున్నాము."

పారిశ్రామిక దేశాలకూ పారిశ్రామికంగా అభివృద్ధి పొందని దేశాలకూ మధ్య ఎటువంటి సంబంధాలు కొనసాగుతున్నాయో ఈ మాటలు స్పష్టంగా చూపిస్తున్నాయి పారిశ్రామిక దేశాలు ప్రపంచంలోని వనరుల్ని అయిదారిమీద దుర్వ్యయం చేస్తూండడమేకాదు, అవి ఆర్థిక సహాయం ఇవ్వడం పరాధీన దేశాలలోని వనరులూ పెట్టుబడులూ దేశం నుంచి బయటకు పోయేటట్లు చేసుడానికే ఉద్దేశించబడింది అని యిచ్చిన సహాయంతో నిర్మించబడిన పరిశ్రమలు అ పరాధీన దేశాన్ని పారిశ్రామిక దేశానికి అంటగట్టివుండడానికి తోడ్పడుతూంది

దక్షిణ అమెరికాకు ఇస్తూన్న సహాయం, అటువంటి సహాయం ఏమీ ఇవ్వనన్నటికన్న హెచ్చు దారిద్ర్యాన్ని సృష్టిస్తూంది. ఎందు చేతనంటే, ఆ సహాయంతో ఉత్పత్తి ఎక్కువయి, దేశంలోంచి లాభాలను ఎక్కువగా తీసుకొని పోవడానికి అవకాశాలను కలిగిస్తూంది, అదికోత్పత్తి అన్నది. వట్టి భ్రమ, ఏమంటె దానివలన కలిగేలాభం ఆ సహాయం ఇస్తున్నవాళ్ళది.

అమెరికా దక్షిణ అమెరికాకు 20 కోట్లు డాలర్ల విదేశీ రుణాలు నిచ్చింది. అదే కాలంలో ఆ దేశాల, అనేకి వనులయిన పరిపాలకులు 20 కోట్లకు పైగా ద్రవ్యాన్ని స్విట్జర్లండ్ బ్యాంకులలో దాచిపెట్టారు.

అమెరికా అదనపు ఆహార వస్తువులతో వ్యవహరిస్తున్న తీరు చూస్తే పాశ్చాత్య పారిశ్రామికవేత్తల క్రూర ప్రవర్తన కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. గడచిన సద్నాలుగేళ్ళలో అమెరికా ప్రభుత్వం 400 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టి తన దేశంలోని అదనపు సరుకులను కొనేసింది తుపరంగా కొని నిలవలుబోసినగోధుమ, ఓట్సు, బార్లీ మొక్కజొన్న వెన్న,చీజ్ మొదలైనవానిలో విషాంకురి పేసినియనుమోగం చేసేశారు. పాశ్చాత్యరాజ్యాలలో ఆ సరుకుల ధరలు తగ్గకుండా నిలిపివుంచేందుకే వాటి అవసరాలేరు గుట్టలు గుట్టలుగా పడేసిన వెన్న చీజ్‌లమీద పీరంగు పోసి నియనుమోగం చేశారు.

1960 నాటికి అమెరికాలో ఆ విధంగా నిలవబోసిన 1250 లక్షల టన్నుల గోధుమలూ వుపయోగిస్తే ఓసిడాపాటు భారత దేశంలో ప్రతి ఒక్కరికీ కడుపునిండా తిండి పెట్టవచ్చు.

పేదదేశాలను పీక్కుతిని ధనికదేశాలు బలిస్తున్నాయి ఏదేశపు ఎగుమతులకయినా ప్రపంచపు ధరలు బాగుపడుతుంటే తగ్గినట్లయితే ప్రపంచ బ్యాంకుయొక్క బరాస యొక్క ఒక దేశాని కొక దేశం ఇచ్చుకున్న పెట్టుబడులు యావత్తూ తుడుచుకుపోతాయని హామర్షెల్డ్ అన్నారు.

ఇదికనక మనసులో వుంచుకొని చూస్తే ఇటీవలి కాలంలో పేదదేశాలు ఇచ్చుకొంటున్న ధరలు నలభైశాతం పెరగటంలోని మోసం అర్థం అవుతుంది.

పాశ్చాత్య దేశాలలోని పారిశ్రామికోత్పత్తి ప్రపంచంలో వున్న ఆకలిని తగ్గించలేదు సరికదా, దానివలని లాభాలు తీసేటందుకు పనుపయోగిందబడుతోంది.

ఐక్య అరబ్ రిపబ్లికు తన దేశప్రజల సామాజికస్థితిని దక్కుదరచటానికి గట్టి కృషి చేస్తూంది ఆదేశపు ప్రజలసంఖ్య 280 లక్షలు' వారిలో 160 లక్షలమంది 'విల్హార్జియాసిస్' వ్యాధితో బాధపడుతున్నారు. అది మనిషిని కుంగదీసే వ్యాధి. దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మందిని పట్టుకు పీడిస్తున్న ఈ వ్యాధి వలన ఆ దేశ జాతీయాదాయంలో మూడో వంతు - సూమారు కోట్ల డాలర్లు - ఖర్చయిపోతూంది.

ఈ రోగాన్ని నివారించాలంటే దేశంలోని 4200 గ్రామాలలో మరుగు దొడ్లు కట్టించాలి. అయితే ఆ మరుగుదొడ్లవలన దేశారోగ్యానికి మరో ప్రమాదం వుంది నైల్‌డెల్టాలో నీటి జలలు చాల పైన పుంటాయి అస్వాన్‌డామ్ కట్టి, నదిలో నీటి పరవును తగ్గించడగిలినప్పుడే మరుగుదొడ్ల కార్యక్రమం విజయవంతం అవుతుంది.

అస్వాన్‌డామ్ కడితే మరో ఇబ్బంది వుంది ఇప్పుడున్న కాలువల ద్వారా నిల్హార్జియాసిస్ ఇతరప్రదేశాలకు వ్యాపించే ప్రమాదం వుంది. ఆ రోగాన్ని మోసుకొచ్చే నత్తల్ని, ఆ వ్యాధిని నిరోధించి నిర్మూలించడానికి ఎంతెంతో ధనం కావాలి

పరమ శత్రువులు

ఆయుధపోటీ, ప్రచ్ఛన్నయుద్ధమూ మానవజాతికి పరమశత్రువులనే విషయాన్ని విస్పష్టంగా అర్థం చేసుకోవాలి.

దక్షిణాఫ్రికాలో జీర్ణకోళన్యాధి వలన ఏటా 10 వేల మంది చనిపోతున్నారు కాండోడియాను పీల్చిపిప్పిచేస్తున్నవుళుంచిని కలక్షల డాలర్లు వ్యయపరస్తే నిర్మూలించవచ్చు ఒక్క పెన్సిలిన్ ఇంజక్షన్ ఇచ్చి అనేకకోట్ల మంది పడుతున్న బాధలు తగ్గించవచ్చు. 50 కోట్లమందికి కళ్ళజబ్బులతోబాధపడుతున్నారు ఆఫ్రికనుల సంతానంలో 60 శాతం ప్రోటీన్ లోపం వలన కలిగే వ్యాధులకు గురి అవుతున్నారు

అమెరికా అదనపు వ్యవసాయోత్పత్తులను నిలవచేసేందుకే నిరాహారులై యున్నపై జనానికి తిండి లేకుండా చెయ్యడమేకాదు ఐదుగు దేశాలు హెచ్చు ధరలకు ఆహార పదార్థాలను తెప్పించుకోవలసిన స్థితి కలిగిస్తూంది.

1950లో 100 ఐదుగు దేశాలలో ప్రజల తలసరి ఆదాయం పది డాలర్లు పెరిగింది, అయితే అక్కడ జనాభా అంతకంటె ఎక్కువ పెరిగింది ఆ విధంగా ప్రపంచం మొత్తం మీద దారిద్ర్యం మరి కాస్త హెచ్చింది.

దారిద్ర్యాన్నివట్టిదుర్వ్యయం ఎంతవుతూందో చెప్పలేము 10 వసంతాల్లో అర్ - సూమారీ మొత్తానికంటె ఎక్కువ ప్రయాణంచేసి నప్పుడు దారిలో అతనికి నైజీరియా ప్రాంతం ఒక్కటే పచ్చగా కనబడింది, ఆ మధ్యనున్న మహా ఎడారుల్ని సస్యశ్యామలంచేస్తే ప్రపంచ జనాభా మరో ఇంత పెరిగినా తిండి లోపం వుండదు కాని అలా చేయడానికి అటంకం కలిగిస్తున్నది, ఆ యుధాల పోటీ ఒక్కటే.

పరిశ్రమలు వృద్ధిపొంది వుండని దేశాల సమస్యలు ఏలావు భూమో ఒక్క వుదాహరణ నిస్తాను. అభివృద్ధి పొందుతున్న దేశాలలో గ్రాగేసీరు, పాలేసీరు విద్యుత్తు బాలా అవసరం. ఆల్జీరియా ప్రజలకు నీరు అందివ్వాలంటే 500 మైళ్ళ పొడుగున పైపులైను వేయాలిసి వుంటుంది, దీనికి 250 లక్షల పౌనులు ఖర్చు అవుతుంది. అది ఏ మాత్రం? ఒక రాకెట్‌కయ్యే ఖర్చులో అది ఎన్నోవంతు ఇతర దేశాలలోకూడా ఇటువంటి సమస్యలు అసంఖ్యాకంగా వున్నాయి.

ఆయుధ పరిశ్రమ

అమెరికావంటి దేశాలలో ఆయుధ పరిశ్రమ పాత్రను పరిశీలించడం అవసరం ప్రపంచ సంక్షేమం వచ్చినప్పుడల స్టాక్ మార్కెట్‌లో ధరలు బాగా పడితే దళకూడా వుంటుంది. బెర్లిన్ సంక్షోభం వచ్చినప్పుడు స్టాక్ మార్కెట్టులో ఎన్నడూలేనన్ని లాభాలు వచ్చాయి. దానికి కారణాలు పరిశీలిద్దా .

అమెరికా రక్షణశాఖ శాలుకు అస్త్రుల నిలవ పదేళ్ళ క్రితం 16000 కోట్ల డాలర్లని అందనా వేశారు. ఆశాఖ ఆదీనంలో అమెరికాలో 320 లక్షల ఎకరాలూ, విదేశాలలో 30 లక్షల ఎకరాలూ దూమివుంది.

1962 లో రోదసీ కార్యక్రమాల ఖర్చు మినహా కేవలం ఆయుధాల కోసం 5300 కోట్ల డాలర్లు ఖర్చు చేశారు అ ఏడాది ఆయుధాలకై శేసేం. రోదసీపరిశోధనలకయి శేసేం బడ్జెట్‌లో 63 శాతం వ్యయపరచారు సూరో అను శాతం మాత్రే యుద్ధ సైనికుల కోసం వ్యయపరిచారు. అప్పుల వడ్డీ తీర్యానంలో 80 శాతం సైనిక రుణాల వడ్డీతే అయ్యింది.

గత యుద్ధాలకయిన వ్యయంలో 77 శాతం ప్రచ్ఛన్న యుద్ధం కోసమూ, భవిష్యత్ యుద్ధానికితయారీల కోసమూ వ్యయమవుతూ ంది, ఆ విధంగా వందల కోట్ల డాలర్లు అమెరికను యుద్ధ శాఖకువ్యయం అవుతూండడం చేత అది అమెరికను జీవితంలోని ప్రతి రంగాన్నీ కుంగదీస్తూంది. మానవజాతి జీవితాన్నే హింసల పాల్జేస్తూంది, అమెరికాలో ఉక్కు- పెరిపోన్ పెరిగ్రాఫ్, మెట్రో పాలిటన్ జీవిత బీమా కంపెనీ, జనరల్ మోటార్సు న్యూజెర్సీస్టాండర్డు ఆయిల్ కంపెనీలన్నింటి ఆస్తుల విలువకు మూడింతలు అస్తి అమెరికా సైన్యశాఖ వారి చేతిలోవుంది.

పైన చెప్పిన సంస్థలన్నింటిలో పనిచేస్తున్న వారికన్న మూడింతలమంది రక్షణశాఖ కార్యాలయంలో పనిచేస్తున్నారు ఈజనశక్తి, సంపద అమెరికాలోని పెద్దపరిశ్రమలకు ముడిపడివుంది. కోట్ల డాలర్ల మిలిటరీ కంట్రాక్టులు అశంపేసికు చెదురు టాయి

1960 లో సైనిక పరికరాలను సమకూర్చేటందుకు 2100 కోట్ల డాలర్లవ్యయపరిచారు.అ సొమ్ము మొత్తం15 పెద్దకార్పొరేషన్లకువెళ్లింది కంట్రాక్టులు రూపంలో. అంటే ఈమహాసంస్థలు అ మెరికాలోని సైనికాధికారులు పెంచి పోషిస్తున్నాయన్నమాట, దీనికి పరిశంగా మేజర్ హోదాకన్న పై హోదాగల రిటైరయిన సైనికాధికారులు 1400 మంది ఆమహా సంస్థలలో ఉద్యోగులుగా వుంటున్నారు

అమెరికన్ విధానమూ ఆయుధపోటీ ఇవి పరస్పర సంబంధం కలిగి తమ స్వార్థంకోసం ఆయుధ పోటీ కొనసాగేటట్లు ప్రయత్నిస్తున్నాయి

యుద్ధవస్తువులకై సబ్ కాంట్రాక్టులు చిన్న చిన్న పట్టణాలలోవున్న కంట్రాక్టర్లకు మహా ఇవ్వబడుతున్నాయి. లక్షలసంఖ్యలో ఉద్యోగాలిస్తున్నారు. ఒక్క రక్షణశాఖలోనే నలభై లక్షల మంది పనిచేస్తున్నారు వాళ్ళకి చేస్తే జీతాలే 1200 కోట్ల డాలర్లుంది పీరుగాక మరో 40 లక్షల మంది ఆయుధాల ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నారు.

అంటే కోటిమందికి ఉద్యోగాలు పైనిక శాఖమీద ఆధారపడి వున్నా యన్నమాట. అమెరికాలోని కొన్ని ప్రాంతాలలో వీరి శాతం దాల ఎక్కువగా వుంటుంది. కాలిఫోర్నియాలోని శాడియాన్‌గో లోని పరిశ్రమలలోని వుద్యోగాలలో 82 శాతం రాకెట్ ఆయుధాల నిర్మాణంలో వున్నారు కన్సాస్ రాష్ట్రానికి చెందిన వివిటాలో 72 శాతం వుద్యోగులు, వాషింగ్టన్ రాష్ట్రంలోని పీటిలో 58 శాతమూ రాకెట్ ఆయుధ నిర్మాణంలోనే పని చేస్తున్నారు. కన్సాస్, వాషింగ్టన్ న్యూ మెక్సికో కనెక్టికట్, కాలిఫోర్నియాలలోని కర్మాగారాలలో పనివారలలో 30శాతం రక్షణ కాంట్రాక్టులమీదనే పనిచేస్తున్నారు. ఒక్క కాలిఫోర్నియాలోని ఆయుధ కర్మాగారాలే ఏటా 500 కోట్ల డాలర్లు జీతాలు చెల్లిస్తున్నాయి లాస్ ఏంజల్స్‌లోని వుద్యోగాలలో సగభాగం ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఆయుధవ్యయంతోనే ముడిపడి వున్నాయి.

అమెరికా మొత్తంమీద ఆర్థిక వ్యాపారాలలో సగభాగం పైనిక వ్యయంమీద ఆధారపడినవే

ఆయుధాలపోటీలో, ప్రచ్ఛన్న యుద్ధంలో, దోపిడిని సమర్థంగా నడపడంలో, దీనధనిక దేశాలమధ్యనున్న నేటి సంబంధాలనదీధంగా నిలవడంలో ఎంతెంతో ధనం వినియోగింద ఐదుతూంది.

ఆహార పదార్థాల దుకాణాలూ, పెట్రోల్ దుకాణాలూ ప్రతి ఒక్కటీ యుద్ధ సరికరాల ఉత్పత్తి కొనసాగడం మీదనే ఆధారపడి వున్నాయి. దీని అర్థం ఒక్కటే. అమెరికాలోని సమాజం మొత్తంగా మారడానికి ఒప్పుకొంటే తప్ప ఆదేశం కొంతిని తరించలేదు

ఈ విధానాలను అనుసరించడం వలన మనగోళంలో మానవజీవితానికి కలగనున్న ముప్పును చూపడానికై కొద్దికాలం క్రితం ఆఫ్రికా: ప్రపంచమూ అనే నా గ్రంథంలో వ్రాసిన కొన్నిఅంశాలను ఇక్కడప్రాయడ అవసరం, 1963లో 32 వేలకోట్ల టన్నుల టిఎన్‌టి పేలుడు శక్తుల ఆయుధాలు మహాశక్తుల వద్ద నిలవవున్నాయి. రెండో ప్రపంచయుద్ధం మొత్తంమీద పుపయోగించిన పేలుడు శక్తిని ఒక్కొక్కరోజున వ్యయపరస్తూనే స్తే సైనపెన్న మొత్తాన్ని వ్యయపరచడానికి 146 సంవత్సరాలు పడుతు ది. ఈ అణ్వస్త్రాలు ప్రతిఏటా రెట్టింపు అవుతున్నాయి

అమెరికా 1,30 000 ఆర్సోల్ నెర్వ్‌గాన్ బాంబుల్ని నిలవచేసి వుంచింది వీనిని పేల్చితే 4559 లక్షల టదరపు మైళ్ళ మేరలో మరి జీవపదార్థం వుండదు. అంటే అమెరికా పైభాగానికి 151 రెట్లు. ఈ గోళంలోని భూభాగానికి ఎనిమిదింతలు ప్రదేశం విధ్వంసం అవుతుంది.

ఈ ఆయుధాల్ని జేరవేసే రాకెట్లుటూగోళమంతటా చెల్లాచెదురుగా వున్నాయి. హెచ్చరిక అందిన 30 సెకండ్లలో అవి బయలుదేరగలుగునట్లు ఏర్పాట్లు జరిగేయి, బ్రహ్మాండమయిన కంప్యూటరు యంత్రాలు రాడార్ సమాచారాన్ని పట్టి చేసిన నిర్ణయాలతో యీ రాకెట్ ఆయుధాల నుపయోగించే నిర్ణయం జరుగుతుంది. అసమాచారాన్ని అందించేరాడార్లు రాకెట్ల రాకకూ, ప్రకృతి పుటవలకూ తేడాను గుర్తించలేవు

ప్రతిదినం, ప్రతిక్షణం మన గోళంమీది జీవితాలు యావత్తూ విధ్వంసమయిపోయే ప్రమాదం వుటూనే వుంది. 1945 - 60 ల మధ్య 50 అణ్వస్త్ర రాకెట్లో, అణ్వస్త్రాలతో వున్న విమానాలో ప్రమాదాలకు గురి అయాయి 1960 లో గ్రీన్‌లాండ్‌లోని రాడార్ యంత్రం ఉదయిస్తున్న చంద్రుణ్ణి సోవియట్ రాకెట్ దాడిగా వ్యాఖ్యానించింది.

మెంటనే సోవియట్ యూనియన్‌ను తుడిచి పెట్టడానికి నిర్ణయం చేశారు. కాని అ అరనిమిషంలో కెనెడియన్ వైస్వాధిపతికి అనుమానం కలిగింది. దానికి కొన్ని యాంత్రిక ఘటనలు తోడ్పడ్డాయి సముద్రంలోతేలివస్తున్న మంచుకొండ తగిలి సముద్ర గర్భంలో విద్యుత్ తీగలు తెగిపోయాయి. అందుచేత అలస్యమయింది. ఒక్క చిన్న పొరపాటు అందనా తొ దరపాటు సాంకేతికమయిన తప్పుడు సమాచారంతో భూగోళానికి దగ్గరవలం అయిపోతుంది. అసంఖ్యాక ప్రాణికోటి మహాభయంకర మృత్యువాత బడిపోతారు.

ఇటువంటి భయానక పరిస్థితిని కలిగించగల విధానాలను ఇన్ని ఏళ్ళుగా కొనసాగిస్తున్నవారి కన్న పరమ కిరాతకులు వేరే వుండరని నా అభిప్రాయం. ఈ ప్రజా హంతకులు జీవితాన్ని మొత్తంగా ప్రమాదంలో పెట్టకమే గాక ఆకలితో కోట్లకొలది మందిని మార్చి దంపుకూ ఆనలు జీవిత ప్రమాణాన్నీ పాతికేళ్ళకు కుంచించాడు.

ఆఫ్రికాకదలాలి

మనల నెదుర్కొంటున్న సమస్యలను ఇ

అమెరికా దౌత్యకార్యాలయంవద్ద కమ్యూనిస్టుపార్టీ నిరసన ప్రదర్శన

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులకు తీవ్ర అసమ్మతి; అమెరికా సైన్యాలు వెంటనే వైదొలగాలని డిమాండు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఉత్తర వియత్నామ్‌పై బాంబు దాడిని తీవ్రంగా ఖండిస్తూనూ, దక్షిణ వియత్నామ్‌నుండి అమెరికా సైన్యాలు వెంటనే వైదొలగాలని డిమాండు చేస్తూనూ నేడు ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎదుట ఢిల్లీనగర కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పెద్ద నిరసన ప్రదర్శన జరిగింది.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు, రాజ్యసభ కమ్యూనిస్టు పక్షనాయకులు అజయ శ్రీ భూపేష్‌గుప్త, కేంద్ర కార్యదర్శి వర్గసభ్యులు శ్రీ యోగేంద్రశర్మ, ఢిల్లీనగర కమ్యూనిస్టు నాయకులు మహమ్మద్ పరూకీ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. అమెరికా రాయబార కార్యాలయం ఎదుట ప్రదర్శకుల సమ్మేళనంలో దీర్ఘప్రసంగించారు.

ఆ తరువాత ప్రదర్శకులు అమెరికా రాయబారికి ఒక మెమొరాండం సమర్పిస్తూ, అమెరికా సైన్యాలు దక్షిణ వియత్నామ్‌లో తిష్టవేయడం ఆగ్నేయాసియా ప్రాంతానికి, ప్రపంచానికి ప్రమాదకరమేగాక ఇండో-చైనాపై జెనీవా ఒప్పందానికి పూర్తిగా విరుద్ధమని తెలియజేశారు.

అమెరికా గనుక ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని బేఖాతరుచేసి దానికి విరుద్ధంగా వ్యవహరిస్తే అది తరువాత పరిణామాలకు అమెరికా బాధ్యత వహించవలసి వుంటుందని తెలియజేశారు.

ఉ. వియత్నామ్‌పై అమెరికా దాడులకు సాఫ్‌పాయ్ విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 11

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా జరిపిన విమానదాడులు భారతదేశంలో చాలా ఆందోళనకు కారణమౌతాయని, ఈ దాడులు చివరకు ఒక పెద్ద యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందనీ, అందుచే జెనీవా సమావేశంలో వియత్నామ్ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనడం మంచిదనీ పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ నేడు ఒక ప్రకటన చేశారు.

అమెరికా దాడులవలన, అమెరికా అనుసరిస్తున్న పరిణామం రాకపోగా విరుద్ధ పరిణామాలు తలెత్తాయని ఆయన అన్నారు.

భారత, చైనా వివాద పరిష్కారం సంభాషణలద్వారానే సాధ్యమని పాంపిడో

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

భారత చైనా సమస్యను సమస్యాత్మక కారణాలు సంప్రతింపులద్వారా మాత్రమే పరిష్కరించుకోవచ్చని భారత ప్రాన్స్ ఉభయ దేశాలూ యేకాభిప్రాయం కలిగి వున్నవని ఫ్రెంచ్ ప్రధాని జార్జ్ పాంపిడో నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

భద్రతాసంఘానికి సోవియట్ నిరసన పత్రం

బాన్న న్యూయార్క్, ఫిబ్రవరి 11

ఉత్తర వియత్నామ్‌లో అమెరికా దురాక్రమణ దర్యాప్తు జరుపుతున్న పరిస్థితులో సోవియట్ ప్రభుత్వం తన అంతర్జాతీయ విధులను నెరవేర్చవలసి ఉంటుందని సోవియట్ ప్రభుత్వం భద్రతాసంఘానికి నిన్న ఒక పత్రాన్ని అందజేసింది.

బాన్‌లో సోవియట్ ముఖ్య ప్రతినిధి నికోలయ్ ఫెడొరెంకో ఒక లేఖను ఈ పత్రానికి జతచేయుచూ ఈ పత్రాన్ని సభ్య రాజ్యాలన్నిటికీ అందజేయవలసిందని కోరారు.

వియత్నామ్‌పై అమెరికా దాడులకు బ్రిటన్ సమర్థన

లండన్, ఫిబ్రవరి 11

దక్షిణ వియత్నామ్‌తో వియట్‌కాంగ్ గెరిల్లాల దాడులకు ప్రతీకారంగా ఉత్తర వియత్నామ్ మీద జరిపిన దాడులను బ్రిటన్ బలపరుస్తూందని అధికారవర్గాలు నేడు తెలుపుతున్నాయి.

నేటి పుదయం ప్రధాని హెరాల్డ్ విల్సన్ మంత్రి మండలి సమావేశంలో వియత్నాం పరిస్థితి కీలకమవుతుండడం గురించి చర్చించారు.

వియత్నాం పోరాటగతి గురించి దాని రాజకీయ పరిణామాలనుగుర్తించి బ్రిటన్ అమెరికా రాయబార వర్గాలద్వారా పరస్పరాభిప్రాయ వినిమయం చేసుకొంటున్నాయని తెలుపబడింది.

ఇదే వైనాలో జరిగిన 7 నెల్ల యుద్ధానికి స్వస్తి చెప్పిన 1954 నాటి జెనీవా సభ వంటి దానిని సమావేశ పరచేందుకు సహాధ్యక్ష దేశం అయిన బ్రిటను చొరవ తీసుకోదని స్పష్టం అవుతుంది.

లేబర్ పార్టీ సభ్యుల అభ్యర్థన

లండన్, ఫిబ్రవరి 11

వియత్నామ్‌లో యుద్ధ విరమణ సాధించే ఉద్దేశంతో బ్రిటన్ చొరవ తీసుకోవాలని కోరుతూన్న ప్రతిపాదనమీద 50 మంది లేబర్ పార్లమెంట్ సభ్యులు నేడు సంతకాలు పెట్టేరు.

పార్టీలోని ప్రముఖ అతివాద నాయకులు ఆ ప్రతిపాదనకు తయారు చేశారు.

దీనివలన ప్రభుత్వాభిప్రాయంలో మార్పు ఏమీ వుండదని భావించబడింది. ప్రభుత్వపార్టీ మేనేజరు దానికి అనుమతించారు అంతర్గత రెండు గంటలపాటు జరిగిన లేబర్ సమావేశంలో అతివాద సభ్యులు అమెరికా అనుసరిస్తున్న వియత్నామ్ విధానాన్ని తీవ్రంగా విరమించారు.

నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పేకొన్ని పరిశ్రమల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలరెండూ భాగస్వాములుగావుండాలనే సూచనను ప్రణాళిక సంఘం అమోదించింది.

ఇండోనీషియాకు మౌంట్‌బాటన్ బెదరింపు

కౌలాలంపూర్, ఫిబ్రవరి 11

మలేషియా-ఇండోనీషియాల మధ్య ప్రస్తుతం సాగుతున్న సంఘర్షణ పూర్తి యుద్ధంగా గనుక పరిణమిస్తే అందుకు బాధ్యత అంతా ఇండోనీషియా బాధ్యతలు సోకర్నోదే. నని బ్రిటిష్ రక్షణబలాల ప్రధాని లార్డ్‌మౌంట్‌బాటన్ నిన్న యిక్కడ అన్నారు.

ఆయన విన్నవే యిక్కడకు వచ్చాడు ఆయన ప్రస్తుతం సింగపూర్ కాబినెట్ తూర్పు దిశగావున్న బ్రిటిష్ సైనికస్థావరాలను తనిఖీ చేస్తున్నాడు.

సోకర్నో చెప్పుకుంటున్నట్లు దోర్నియో సరిహద్దులో వారికి 30వేల పైనికు లున్నారని తాను నమ్మలేకపోతున్నానని ఆయన విమానాశ్రయంలో జరిగిన వార్తా గోష్ఠిలో చెప్పాడు అయితే అక్కడ ఇండోనీషియన్ బలాలసన్నద్ధత మలేషియా భద్రతకు ప్రమాదకరంగానే పరిగణించాల్సి వుంటుంది అని ఆయన అన్నాడు.

మంత్రివర్గంతో జాన్సన్ భేటీ

వియత్నామ్ పరిస్థితిపై చర్చ

వాషింగ్టన్ ఫిబ్రవరి 11

నేటి రాత్రి వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు తన మంత్రులను కలుసుకొని వియత్నామ్ సమస్యను సమగ్రంగా తర్కించారని ప్రకటించబడింది.

బరాసలో అమెరికను ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సను కూడా సభలో పాల్గొన్నారనీ, ఇటీవలి యుద్ధపరిణామాలమీద బరాస ప్రతినిధుల అభిప్రాయాలు ఎలా వున్నాయో రిపోర్టునిచ్చారనీ చెప్పారు.

ఎన్నికల అనంతరం జనవరి 20 న వదలివేసుకొన్నాక అధ్యక్షుడు జాన్సన్ జరిపిన మొదటి మంత్రివర్గ సమావేశం ఇదే

భారత్ కు సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్న రష్యాకు ప్రశంస

మంత్రి గురుమూర్తి ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 11

శాస్త్రీయ సాంకేతిక రంగాలలో భారతదేశం అభివృద్ధి చెందటానికి సోవియట్ చేసిన సహాయం అసమానమైనదని, చిరస్మరణీయమైనదని ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ వి. గురుమూర్తి నేడిక్కడ అన్నారు

విలాయ్ ఒస్సిందవత్రంపై సోవియట్, భారతదేశాలు సంతకాలుచేసిన తర్వాత పది సంవత్సరాలలో ఇరుదేశాల మధ్య ఆర్థిక, సహకార సంబంధాలు అతి వేగంగా అభివృద్ధి చెందాయని కార్మికమంత్రి భారత-సోవియట్ ఆర్థిక సహకార దశాబ్దోత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సందర్భంలో సోవియట్ వైస్ కాన్సుల్ యస్. హెచ్. విదాయేవ్ ప్రసంగిస్తూ సోవియట్-భారతదేశాల స్నేహ సంబంధాలను పటిష్టం చేయడంలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన పాత్ర వహించారని వివరించారు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

సోవియట్ సహకారంతో భారతదేశంలో నెలకొల్పబడ్డ పరిశ్రమలు భారత-సోవియట్ దేశాల మిత్రత్వానికి చిహ్నాలుగా నిలుస్తాయి ఆయన అన్నారు

మరి ముందు ఉభయ దేశాల పద్మ సుహృద్భావ సంబంధాలు ఇంకా బలపడి, మంచి ఫలితాలు నివ్వగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

మద్రాసు, అన్నామలై యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ల ప్రకటన

ఆందోళన విరమించాలని విద్యార్థులకు విజ్ఞప్తి

మద్రాసు ఫిబ్రవరి 11

విద్యార్థులు తమవదుపులకు దేశప్రయోజనాల దృష్ట్యా వెంటనే హిందీవ్యతిరేక ఉద్యమాన్నివిరమించాలనిమద్రాసునిశ్వవిద్యాలయఉపాధ్యాయులు డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్, అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్‌లు నేడు సంయుక్త ప్రకటన ద్వారా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

వారు తమ ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు

ఇటీవల హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంలో ఎంతో మంది ప్రాణాలను కోల్పోవటం, ఆస్తిపాస్తులకు నష్టం వాటిల్లటం జరిగింది, ఇందుకు మేమంతా విచారిస్తున్నాం. రాష్ట్రంలో నిర్వచిత ఉద్రిక్త పరిస్థితిని అనరాగా తీసికొని, భాషా సమస్యపై ఆందోళన సాగిస్తున్న విద్యార్థులంతా చేరి పంచుపిద్రోహశక్తులు విధ్వంసక కార్యక్రమాలకు తలపడ్డాయి ఇంగ్లీషును అధికారభాషగా ఉండేందుగా రాజ్యాంగాన్ని సవరించాలనేకోర్కెను మేము సమర్థిస్తున్నాం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆయన సహచరులు ఈ ఎత్తయులో తగు దర్యాప్తు గైకొనగలమని మాకు హామీఇస్తారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు తమ చదువుల దృష్ట్యానూ, దేశప్రయోజనాల దృష్ట్యా సమ్మె ఆందోళనను విరమించాలనివిజ్ఞప్తి చేస్తున్నాం

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి మూసివేత

మద్రాసు ఫిబ్రవరి 11

మద్రాసులోని స్టాక్ ఎక్స్ఛేంజిని రేపు మూసివేస్తున్నారు హిందీ వ్యతిరేకోద్యమం నాడు రేపు హర్తాళ్‌కు పిలుపు యిచ్చినందున, స్టాక్ ఎక్స్ఛేంజి ఉద్యోగులు భద్రతకోసం ఈ చర్యతీసుకొన్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజి మేనేజమెంటు పేర్కొన్నది.

ప్రముఖ పారిశ్రామిక వేత్త, పొల్లాచి నియోజకవర్గ లోకసభ్యులు శ్రీ ఎన్. మహాలింగం పోలీసు కాల్పులలో మరణించిన వారికి సానుభూతి సూచకంగా నేటి నుంచి మూడు రోజులపాటు నిరాహారదీక్ష జూనాడు.

బౌల్స్ - శాస్త్రిల చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు రాత్రి ప్రధాని శాస్త్రిని కల్సుకొని చర్చలు జరిపారు వియత్నామ్ పరిస్థితి గురించి వీరి చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

నెలాఖరుదాకా విద్యాసంస్థల మూత

మద్రాసు ప్రభుత్వ ఉత్తర్వు

మద్రాసు, ఫిబ్రవరి 11

రాష్ట్రంలోని అన్నికళాశాలలనూ హైస్కూళ్ళనూ యీ మాసా తంవరకూ మూసివేస్తూ మద్రాసు ప్రభుత్వం నేడొక ఉత్తర్వు ప్రకటించింది.

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేటి ఉదయమే మద్రాసు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌తో సంప్రదించారు ఆ తరువాత కొద్ది సేపటికే యీ ప్రకటన వెలువడింది

మద్రాసులోని కేంద్ర సాంకేతిక కళాశాలనూ, క్రోమ్‌పేటలోని మరో సంస్థనుకూడా యీ రోజు మూసివేశారు.

అన్నామలై విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ రామస్వామి అయ్యర్‌కూడా యీ రోజు ముఖ్యమంత్రితో సంప్రదించారు.

కోయంబత్తూరులో పోలీసు కాల్పులు

కోయంబత్తూరు ఫిబ్రవరి 11

కోయంబత్తూరులోని నవాబ్‌హాత్‌మోర్‌లో నేటిరాత్రి పోలీసులు కాల్పులు జరిపారు, కాల్పులవల్ల జరిగిన నష్టాల వివరాలు ఇంకా తెలియరావటం లేదు. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున రిజర్వు పోలీసుదళాలు శాంతిభద్రతలు బందోబస్తు.

ఆ ప్రాంతంలోని దుకాణాలకు కొంత మంది దుండగులు నిప్పుపెట్టారు, లాంపు బండ్లను రోడ్డుమీదకులాగి ట్రాఫిక్‌ను నిల్చిపేశారు. పోలీసు దళాలు అక్కడకు చేరగానే వారిపై రాళ్ళవర్షంకురిపించారు. లాఠీచార్జి జరిపినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోయింది తర్వాత పోలీసులు కాల్పులు జరిపారు.

కొట్టాయంలో విద్యార్థుల నిరశనదీక్ష

కొట్టాయం, ఫిబ్రవరి 11

కొట్టాయంలోని 3 కళాశాలల 11 హైస్కూళ్ళ విద్యార్థులు నేడు క్లాసులకు హాజరుగాకుండా హిందీ వ్యతిరేక ప్రదర్శనలలో పాల్గొన్నారు

సి. యస్. యస్. కళాశాల వద్ద గత రెండు రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న విద్యార్థి నేడు కూడా దీక్షను కొనసాగిస్తున్నాడు. మరో కళాశాలవద్ద నలుగురు విద్యార్థులు క్రీస్తుకళాశాలవద్దనుద్దరు విద్యార్థినులు నేడు నిరాహారదీక్షను ప్రారంభించారు.

తొలి వార్తలు

మద్రాసు ఫిబ్రవరి 11

నేటి సాయంత్రంవరకు రాష్ట్రం నలుమూలల నుండి ఇక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి, హిందీవ్యతిరేక ప్రదర్శనలు రైళ్ళను బస్సులను అపివేయడం, రైలు పెట్టెలను బస్సులను తగులబెట్టడం, దోపిడీలు సాగి తడం వంటి కార్యక్రమాన్ని చేపట్టినట్టు స్పష్టమవుతున్నది.

హిందీవ్యతిరేక ప్రదర్శనలు ఒకబస్సుపైన కూడా దాడిచేసి, దానిని నడవరానిదిగా తేలుస్తున్నవి.

కోయంబత్తూరు, మద్రాసు నగరాలలో పోలీసులు బాష్పవాయువు ప్రయోగం, లాఠీచార్జీలు జరిపారు. మద్రాసు నగరంలో నిరసంగా జరిగిన సమీపంలో ప్రదర్శనలు రైలు దగ్ధం కావడం నష్టం కల్గించబోగా, దానిని కాపాడ కాస్తున్న పోలీసులు తుపాకీ కాల్పులు సాగి చారు. ఆ కాల్పులలో ఒక యువకుడు మరణించినట్లు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం విలేకరులకు తెలిపారు.

మంగళూరుకు స్టేషన్‌లో ప్రదర్శనలు ఒక రైలును ఆపుచేసి ఒక పెట్రోలు నిల్వపెట్టాలు ఇతర రైలు పెట్టెలలో ప్రవేశించి లోపలి సామానును నాశనం చేశారు

మద్రాసునగరంలో హిందీ వ్యతిరేక ప్రదర్శనలు అయిదు నేటి బస్సులపై రాళ్లు విసిరి, బద్దలు కొట్టారు రెండు బస్సులకు నిప్పు అంటించారు

మద్రాసు నగరంలో బస్సులు నామమాత్రంగా నడుస్తున్నవి. వీనిలోనూ నేటి సాయంత్రం 7.30 గంటలకు నిలిపివేస్తున్నట్లు ఆర్.టి.సి. అధికారులు ప్రకటించారు.

రైళ్ళ రాకపోకలకు ప్రదర్శనలు ఏమాత్రం కలిగిస్తున్నట్టుగా రైళ్ళ రాకపోకలలో అలస్యం జరుగుతున్నది

మదురైలో గూడ్సు వైనిక దళం సహకారం తీసుకుంటున్నది.

కోయంబత్తూరు, సేలం జిల్లాలలో పరిస్థితి నేడు ప్రశాంతంగా వున్నట్టు వార్తలు తెల్పుతున్నాయి

తంజావూరు రైలు స్టేషన్‌ను ప్రదర్శకులు కొల్లగొట్టారని, కొన్నిచోట్ల రైలు ఎట్టాలు పీకివేస్తున్నారనీ ఇక్కడకు సమాచారం చేరింది

తిరుచిరాపల్లిలో పరిస్థితి మహోగ్రంగా వున్నట్టు వార్తలు అందుతున్నాయి

కోయంబత్తూరుకు 18 మైళ్ళదూరంలోని సోమనూర్ రైల్వేస్టేషన్‌లో గూడ్స్ బండిని ప్రదర్శకులు కొల్లగొట్టారట

హిందీ వ్యతిరేక ఉద్యమానికి పానుబూతగా అరియూరాదమ్ ప్రాజెక్టు వద్ద పనిచేస్తున్న వేయి మంది కూలీలు నేడు సమ్మెచేశారు.

ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని తిరువన్నామలై వద్దనాలలో పరిస్థితి ఉద్రిక్తంగావుంది.

ధాన్యంబస్తాలు చెల్లాచెదురు

తంజావూరు, ఫిబ్రవరి 11

తంజావూరు - మద్రాసు రైలు మార్గంలో వాడవాల్ అనేచోట ప్రదర్శకులు పెట్రోల్‌ను, సిగ్నలు స్తంభాలను ధ్వంసంచేశారు. గూడ్సు రైలు వాగెన్లను ఖద్దలుకొట్టి అందులోని ధాన్యం బస్తాలను, ఇతర సరకులను బైటికితీసి చెల్లాచెదురు చేశారు

అయ్యంపేట వద్దకు రైల్వే ఆస్తికి నివారణవస్తం కలిగించారు.

ఆంధ్రలో హిందీ వ్యతిరేక ప్రదర్శనలు

కుప్పంలో రైలు నిలిపివేత

నెల్లూరు ఫిబ్రవరి 11

నెల్లూరులో 2 వేలమంది కాలేజీ హైస్కూలు విద్యార్థులు తరగతులు మానివేసి పట్టణంలోని ప్రధాన వీధులగుండా హిందీ వ్యతిరేక ప్రదర్శనం జరిపారు.

కుప్పంలో

చిత్తూరుజిల్లా కుప్పంలో 500 మంది విద్యార్థులు హిందీ వ్యతిరేక ఎదర్శనం జరిపి పోస్టాఫీసు పెట్రోల్ అపీసులలోని హిందీ బోర్డులను లాగివేశారు తరువాత రైలు స్టేషన్‌కు వెళ్ళి ప్రయాణీకుల బండిని కొంతసేపు నిలిపి వేశారు

జ్యూడిషియల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు, పోలీసు స్టేషన్, కాలేజీ అపీసులలో హిందీలో వున్న బోర్డులను లాగివేయడానికి ప్రయత్నించారు.

కర్నూలులో విద్యార్థుల సమ్మె

కర్నూలు, ఫిబ్రవరి 12

హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టే సందర్భం తమ వ్యతిరేకతను వెల్లడించేందుకు కి వ లేదీన ఉస్మానియా కాలేజీ, శ్రీ వి ఆర్ శ్రీల కళాశాల, కొన్ని హైస్కూళ్ళ విద్యార్థులు, విద్యార్థినులు శాంతియుతంగా సమ్మెచేసినారు. పాయంత్రం పిల్లల పాఠ్యశాలలో ఉస్మానియా కాలేజీ విద్యార్థిసంఘ అధ్యక్షులైన శ్రీ ప్రభుకుమార్ అధ్యక్షతన, ఉస్మానియా కాలేజీ శ్రీల కళాశాల మెడికల్ కళాశాల, కొన్ని హైస్కూళ్ళకు చెందిన విద్యార్థులు సమావేశమైనారు. మెడికల్‌కాలేజీ విద్యార్థియూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్ రామకృష్ణారెడ్డి, శ్రీల కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షురాలు శ్రీమతి కోరా తలక్ గార్లు పాల్గొనసించినారు ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించినారు

శాస్త్రి ప్రసంగంపై రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, ఫిబ్రవరి 12

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి రేడియో ప్రసంగం తనకు అర్థంకాలేదంగా కలిపివేగా ఉందని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి రాజగోపాలాచారి నేడిక్కడ వ్యాఖ్యానించారు.

"శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అలగేశన్‌లు రాజీనామాలు యివ్వడం జరుగుతుంది, అయితే ఈ రాజీనామాలు అసలు సమస్యమీద ఇవ్వలేకపోవడం సమస్యకు పరిష్కారంకంటే ద్విభాష సిద్ధాంతంపై కాబోయేడు రాజ్యాంగ దిట్టంలోని 17 వ భాగాన్ని రద్దుచేయాలని వారు కోరారు. 1947 లో అధికార భాషగా ఉన్నదానిని (ఇంగ్లీషును) యథాప్రకారమే ఉండాలని వారు పట్టు పట్టారు." అన్నారు.

అన్నాదురై ప్రకటన

"హిందీపట్ల తమిళనాడులో ఎంత వ్యతిరేక భావం ఉన్నదో తెలియడానికి శ్రీ సుబ్రహ్మణ్యం, అలగేశన్‌ల రాజీనామాలు మరొక ఉదహరణ" అని ద్రవిడమున్నేత్రకజగం నాయకుడు శ్రీ సి ఎన్. అన్నాదురై నేడు వ్యాఖ్యానించారు.

హిందీ వ్యతిరేక ఆందోళన లక్ష్యాన్ని వారు ఎంతో ధైర్యంగా, ఎంతో మనోహరగా వ్యక్తీకరించారని దీనికి ప్రతీవారు హర్షం వెలిబుచ్చవలసి ఉంటుందని అన్నారు

నేను వారిద్దరినీ అభినందిస్తున్నాను తమిళనాడులోని ఇంకా అనేకమంది ఈ చూడాలి అనుసరించాలి వీరు పొగడ్తలకు, తియ్యని వార్తాలాపలకు లొంగి పోకూడదు" అని అన్నారు.

"ప్రధానమంత్రి రేడియో ప్రసంగం తరువాతనే ఈ రాజీనామాలు వెలువడం జరిగింది అందుచేత ప్రధాని ప్రకటనపై ఇంతకంటే ఘాటైన విమర్శ వేరే అవసరంలేదు,

ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న భాషా విధానంతో తాను ఏకీభవించరులేదనీ, నెహ్రూ హామీని చట్టబద్ధ మొనరించాలనీ శ్రీ సుబ్రహ్మణ్యం తన రాజీనామా లేఖలో కోరినట్లు నాకు తెలిసింది.

భాషా సమస్యకు ఒక పరిష్కారం కావాలని కోరేవారందరూ దీనికి హర్షం పెలిబుచ్చారు. శ్రీ సుబ్రహ్మణ్యం నర్మగర్భతమ కోర్కెకు అనుగుణ వాతావరణం కలిపుకోవాలి, విద్యార్థులు తమ ఆందోళనను వెంటనే విరమించాలి, విజయం ఉప్పొంగేందుకు వేచివుండాలని కోరుతున్నాను."

హిందీ వ్యతిరేక వాదుల ఆత్మహననం

కోయంబత్తూర్, ఫిబ్రవరి 11

రంగసముద్రంలో ముత్తు గౌండర్ అనే 40 సంవత్సరాల వయసుగల ఒక వ్యవసాయదారుడు నేడు హిందీ వ్యతిరేకోన్మాదంలో ఆత్మహననం చేసుకున్నాడు.

ముత్తు గౌండర్ తన దుస్తులపై పెట్రోలు పోసుకొని అంటించుకొన్నాడు. శరీరమంతా కాలిపోయిన స్థితిలో అతనిని సత్యమంగళం ఆస్పత్రికి చేర్చారు. అతనిపరిస్థితి విషమంగా ఉంది.

అయ్యంపాలయంలో

తిరుచిరాపల్లి అయ్యంపాలయంలో ఒక ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయుడు వీరప్పన్ హిందీని అధికార భాషగా చేస్తున్నందుకు నిరసనగా పెట్రోలు మంటపై పోసుకొని అంటించుకొన్నాడు. అంతకుముందే ఇతడు ఎముకూడా తాగాడు శరీరంకాలిపోయేముందు గానే ఇతడు విగత జీవుడయ్యాడు తరువాత శరీరం పెట్రోలు మంటలకు కాలిపోయింది

జెనీవా సమావేశ సహాధ్యక్షతనుండి బ్రిటన్ నిష్క్రమణ

లండన్, ఫిబ్రవరి 11

ఇండోచైనా (లావోస్ ఉత్తర, దక్షిణ వియత్నామ్, కాంబోడియా దేశాలకు సంబంధించిన ప్రాంతం) సమస్యల పరిష్కారానికై లోగడ జరిగిన జెనీవా సమావేశానికి సోవియట్‌తో పాటు సహాధ్యక్షతవహించిన బ్రిటన్, ఇప్పుడు స్వాధీనంలోకి వైదొలగ నిర్ణయం చుట్టింది.

ఇదివరకు తప్పనిసరి పరిస్థితి పెట్టబడినప్పుడు కూడా బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నిస్తూంది.

సోవియట్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి పరిశీలనగా జెనీవా సమావేశాన్ని తిరిగి సమావేశపరచగల అవకాశం లేకుండా పోతుందని బ్రిటిష్ ప్రభుత్వం వాదిస్తూ అయితే వియత్నామ్ సమస్యా పరిష్కారానికి అవకాశం దొరికితే మాత్రం బ్రిటన్ దానిసహకారం అందజేయడం

వి. ఆర్. కృష్ణయ్యర్‌ను బలపరచటానికి ఐక్య సంఘటన నిర్ణయం

క్విలన్, ఫిబ్రవరి 11

కేరళలో ఇప్పటివరకు కమ్యూనిస్టు మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా వున్న శ్రీ వి. ఆర్ కృష్ణయ్యర్ కన్నూర్ జిల్లాలోని తెల్లిచెరి నియోజకవర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయనను కమ్యూనిస్టు, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీలు కలిసి ఏర్పరచిన ఐక్యసంఘటన బలపరుస్తున్నది ఈ ఎన్నికలో ఐక్య సంఘటన కన్వీనర్ శ్రీ వి. సింగారవేలు నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

రాయల్సీడెకి బ్యాంకు అధ్యక్షుని ప్రయాణం

బొంబాయి, ఫిబ్రవరి 12

బ్యాంకు విప్లవవాదులు అధ్యక్షులు జనరల్ కెనాన్ నేడిక్కడినుంచి పెనాల్ బ్యాంకు విమానంలో రావల్పిండి బయలు దేరారు. నెలన్నర రోజులుగా మన దేశంలో అధికార పర్యటన చేస్తున్నారు.

విమానాశ్రయంలో జనరల్ నెవిన్‌కు గవర్నరు చెరియన్ దంపతులు, ముఖ్యమంత్రి శ్రీ నాయక్ దంపతులు, కొంతమంది మేయరు, మరియు తమిళనాడు ప్రముఖులు వీడ్కోలు నివ్వడం జరిగింది.

మదనపల్లెలో ఘర్షణ

పోలీసులపై హిందీ వ్యతిరేకుల దాడి

కలకత్తాలో హిందీ వ్యతిరేకోద్యమం ప్రారంభం కాగా, విద్యాసంస్థలన్నీ మూసివేత

హైదరాబాద్ ఫిబ్రవరి 11

చిత్తూరుజిల్లా మదనపల్లెలో హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నేడు పోలీసుదళంపై దాడి చేశారని, దీని పలితంగా కొందరు అధికారులు గాయపడ్డారని ఇక్కడకు అధికారవార్త చేరింది.

తిరువతిలోపరిస్థితి నేడు ప్రశాంతంగా వుంది.

కలకత్తాలోకూడా హిందీ వ్యతిరేకప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలో సమ్మెచేస్తున్న విద్యార్థులకు, స్కూలు నిర్వాహకుల మధ్య జరిగిన కొట్లాటలో నలుగురు విద్యార్థులు గాయపడ్డారు.

కలకత్తాలో

కలకత్తా నగరంలోని విద్యా సంస్థ లన్నింటిని ఫిబ్రవరి 15 వ తేదీ వరకు మూసివేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

దక్షిణ కలకత్తాలో నేడు ప్రారంభమైన హిందీ వ్యతిరేక ఉద్యమంలో జరిగిన కొట్టివేతలు-ఘర్షణలు-ధ్వంసకాండలు పోలీసులు కాల్పులు జరిపారు.

సేలంలో

సేలంలో పెట్రోల్, పోస్టాఫీసులపై ప్రదర్శకులదాడిచేసి గాజు అద్దాలను ధ్వంసం చేశారు. ప్రభుత్వ పారిశ్రామిక ప్రదర్శనాలయాన్నికూడా ధ్వంసంచేశారు. వీధి దీపాలను కర్రలతో పాడుచేశారు ట్రాఫిక్ గుర్తులను ధ్వంసం చేశారు.

పట్టణంలోని షాపులన్నీ మూసివేయబడి వున్నాయి. బస్ యజమానులు బస్‌లను నడపకుండా నిలిపివేశారు. ఒక ప్రభుత్వబస్సు ప్రదర్శకులు తగులబెట్టారు.

తిరుచెంగోడుకు రెండు వైపుల రోడ్డు బ్లాక్ అయ్యాయి.

పూండిలో

పూండిలో పోస్టాఫీసును ప్రదర్శకులు ధ్వంసంచేసి రికార్డులను తగులబెట్టారు.

చిదంబరం నగర్‌లో

చిదంబరం నగర్‌లోను, తూతికొరన్‌లోను 60 మంది కాలేజీ విద్యార్థులు గెడ్డ వలుగులను తీసుకొని పోస్టాఫీసులపై దాడిచేశారు.

పోస్టాఫీసు ఉద్యోగులు తలుపులు వేసుకుపోతే గెడ్డపారలతో పెల్లగించి అక్కడ పెలిఫోన్ బూతును ధ్వంసం చేశారు. పెంకుటిళ్ళవరలను నాశనంచేశారు, అనేకమంది విద్యార్థులనుపోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ఓ వి. చిదంబరం కాలేజీనికాలనిర్మాణం లేకుండా వాయిదా వేశారు.

ఆదూర్‌లో

చిదంబరానికి సమీపంలో ఉన్న ఆదూర్ పోస్టాఫీసును విద్యార్థులు రాళ్ళు విసిరారు పోలీసులు వచ్చి వారిపై లాఠీచార్జి జరిపారు.

నైన్యాన్ని పంపవలసిందిగా స్థానిక అధికారులు పై అధికారులకు తెలియ పరిచారు.

తిరుచిరాపల్లిలో

తిరుచిరాపల్లిలో రైలు పట్టాలు పీకివేయడానికి ప్రయత్నిస్తున్న 15 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

తిరుచి రైల్వేస్టేషన్ ఉత్తరం వైపున కావేరినది ఒడ్డువైపున వున్న రైల్వే లెవెల్ క్రాసింగ్ గేటును ప్రదర్శకులు తగులబెట్టారు. రైల్వేపట్టాల బిగింపులను తొలగించివేశారు. టెలిఫోన్ తీగలను తెంపివేశారు. ఇదువలన రైళ్ళ రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.

చింతామణి రోడ్డుమీద వీధిదీపాలన్నిటిని ప్రదర్శకులు ధ్వంసం చేశారు.

మంచానల్లూరులో

మంచానల్లూరులో ప

విజయవాడ స్టేషనులో డౌన్‌యార్డుకు ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 11

విజయవాడ స్టేషన్‌వద్ద మార్షలింగ్ యార్డు నిర్మిస్తున్న సందర్భంలో దానికి సంబంధించిన మొదటి దశ పూర్తయింది. దీనికి అయ్యే 64 లక్షల రూపాయలయింది. ఈ యార్డును నిర్మించడంలో 1100 వాగన్లను ప్రతి రోజూ పంపించడానికి వీలవుతుంది.

ఈ యార్డు మొత్తం నిర్మాణానికి 4½ కోట్ల రూపాయలు అవుతుంది. ఇది పూర్తయిన తరవాత 2000 వాగన్లను పంపించడానికి వీలుకలుగుతుంది.

ఈ యార్డుకు ప్రాధాన్యత వంచేస్తూ దక్షిణ రైల్వే డివ్యూటీ చీఫ్ - ఆపరేటింగ్ మేనేజ్‌మెంట్ శ్రీ శేషాచలం మాట్లాడుతూ, యీ విజయవాడలో యీ యార్డును నిర్మించాలని చాలా రోజుల నుండి అనుకొంటున్నామని, ఈ యార్డు దక్షిణ రైల్వేకు మొత్తానికి సంబంధించి వుంటుందని, త్వరగా వాగన్లను పంపేందుకు అన్ని పనుపాయాలను చేయగలరనీ అన్నాడు.

విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు, ఆర్. చోప్రా మాట్లాడుతూ రోడ్డు రవాణా సంస్థతో పోటీపడి జరిగిన సన్నాహాన్ని పూర్తిచేయగలిగామని ఆయన అన్నారు.

డివ్యూటీ చీఫ్ ఇంజనీరు తె హనీఫ్, రైల్వేఇంటిమార్గ అభివృద్ధిని గురించి మాట్లాడారు.

విజయవాడవద్ద కృష్ణానదిమీద రెండవ వంతెన పూర్తయితే, సామర్లకోట, గూడూరు మధ్యనేవే రెండవలైను జూన్ నాటికి పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

సామర్లకోట - విశాఖపట్నములమధ్య నేవే ఇంటిమార్గం నిషిద్ధ దశలో వార్షిక ప్రణాళికలో పూర్తవుతుందనీ, అప్పుడు గోదావరినది మీద తప్ప విశాఖపట్నం - గూడూరుమధ్య ఇంటిమార్గం వేయడం జరుగుతుందనిచెప్పారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కాంతయ్య వచ్చిన ప్రజలకు స్వాగతం చెబుతూ, 110 లక్షలతో రెండవదశయొక్క పని త్వరలో ప్రారంభిస్తారని తెలియజేశారు.

నవబుకాలెంవద్ద మళ్ళీ రైళ్ళ రాకపోకలు

విజయవాడ ఫిబ్రవరి 11

నవాబుపాలెం - మారినల్లి స్టేషన్లమధ్య రైల్వేమార్గాన్ని బాగుచేసినందువల్ల యీరోజు రైళ్ళ రాకపోకలు మామూలుగా జరుగుతున్నాయి. నిన్న యీ స్టేషన్లమధ్య గూడ్సు బండి బోల్తాపడి పట్టాలుతప్పినందువల్ల ప్రయాణానికి అవరోధం ఏర్పడింది.

"Acc. net Test - Executive officers Part I, II, P W D & Zilla Parishad tests - Postal Tuition offered - prospectus Free-Apply Account Test Institute, Madras-8"

టెండరు నోటీసు

నాచ్చరోని ఆంధ్రయూనివరిటీ హాస్టలుకు ఈదిగువ జాబితా సామానులు 1-3-65 నుండి 31-3-65 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కావలయును. సదరు టెండర్లు 20-2-65 తేదీ మధ్యాహ్నం 4 గంటలోగా దాఖలు చేయవలెను. వివరములు హాస్టలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

1. నరుగుడు కర్రలు.
2. పాలు.
3. నేయి.
4. నియ్యము.
5. నిత్యరాకులు.
6. నవ్వులు, మిర్చి, దినుసులు, పోపు సామానులు వగైరా.
7. మాంసము, కోడి, చేపలు, కోడిగ్రుడ్లు.
8. దేశవాళీ కూరగాయలు.
9. ఇంగ్లీషు కూరగాయలు.
10. కాఫీ పొడి.
11. వండ్లు.

వార్డెను.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా దివి తాలూకా విశ్వనాథపల్లి పంచాయతీ ఏరియాలో మెటల్ రోడ్లున్నూ, మట్టి ఇసుక రోడ్లున్నూ, కల్వర్టులున్నూ వేయుటకుగాను సీలువేసిన టెండర్లు 27-2-64 తేదీ శనివారం సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. అదే రోజు 3½ గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును.

ఎస్టిమేటు వ. నెం. 13.

పని వివరము: (1) మెటల్‌రోడ్లు (2) మట్టి ఇసుకరోడ్లు (3) కల్వర్టులు.

ఎస్టిమేటు రేట్లు విలువ రు. 25,880-00

ప్రతి అయిటమునకు ఎస్టిమేటు విలువను బట్టి సూటికి రు. 5/-లు డిపాజిట్టు చెల్లించవలెను.

వరా: ఇతర వివరములు యీ పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకోవలెను.

[సం.] దారపురెడ్డి గోపాలకృష్ణమ్మ, సర్పంచ్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇన్‌ఛార్జి
విశ్వనాథపల్లి పంచాయతీ,
దివి తాలూకా - 10-2-1965

శ్రీ శాస్త్రి ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

రాలకు కేంద్రం హిందీలో పంపించే ప్రశ్నలతో ఇంగ్లీషులో అనువాదం చేసిన ప్రశ్నలుకూడా జతచేసి పంపించబడగలవని వివరించారు.

ప్రస్తుతం అనుసరిస్తున్న ప్రకారంగానే యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలలో ఇకముందుకూడా ఇంగ్లీషు భాషకొనసాగగలదనిహిందీభాషేతర ప్రాంతాల విద్యార్థులకు శ్రీ శాస్త్రి హామీ యిచ్చారు.

యూనియన్ పబ్లిక్‌సర్వీసు పరీక్షలలో వ్యత్యాస్నాయ భాషగా హిందీని ప్రవేశపెట్టానికి ముందు పరీక్షలలో ఉత్తీర్ణులవటానికి కావలసిన మార్కులనుసహాయాల విషయంలో తగు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయగలమని చెప్పారు.

ముఖ్యమంత్రులతోను, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యావేత్తలతోను చర్చలు జరిపి ఈ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి రూపొందించగలదని తెలిపారు.

హిందీ భాషేతర ప్రాంతాలవారు ఎటువంటి ఇబ్బందులకు లోనుగాకుండా వుండేందుకు వారి ప్రయోజనాలను పరిశీలించాలని తాము ఆతురత చెందుతున్నామని అన్నారు.

హామీలను అమలుచేసే విషయంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రతింపులు జరుపుతామని తెలిపారు

భాషా సమస్యను సహేతుకమైన విశాల దృక్పథంతో ఆలోచించాలని మనం ఏ ప్రాంతానికి చెందినవారమైనా ఏ భాష మాట్లాడుతున్నా మొత్తం దేశం యొక్క శ్రేయస్సును దృష్టిలో పుంచుకోవాలని అన్నారు. దేశ సమైక్యతకు దేశ మంతటికి ఒక అధికార భాష అవసరమని గాంధీ, నెహ్రూ మొదలైన నాయకులూ, రాజ్యాంగ రచయితలూ, విజ్ఞులతోను దూర దృష్టితోను నిర్ణయించారని అన్నారు ఈ లక్ష్యం అభిలషణీయమైనట్టిదే గాక చాలా ఉన్నతమైనదని అన్నారు అయితే ప్రజలందరి విశ్వాసాన్ని పూరగొని సద్భావంద్వారా ఈ లక్ష్యాన్ని మనం సాధించాలని శ్రీ శాస్త్రి అన్నారు.

ఆత్మకూరు గ్రామ కరణం అక్రమచర్య

వేలం వేయకుండానే చెట్లను అమ్మిన ఉదంతం

మంగళగిరి, ఫిబ్రవరి 11

గుంటూరు తాలూకా ఆత్మకూరు గ్రామంలో పోరంబోకులోని చింతచెట్లను గ్రామ కరణం వేలంవేయకుండానే ఈనెల 2,3 తేదీలలో అమ్మివేసినట్లు గ్రామ ప్రజలు అధికారులకు సహజస్థ వంపుకొన్నారు.

చెరువుకట్టమీద ఉన్న ఈ చెట్లను ఈ నెల 9 వ తేదీన కొట్టుచుండగా గ్రామ ప్రజలు దీనిని అడకాయించారు.కాని ఆగలేదు

దానిపై గ్రామస్థులు 150 సంతకాలతో ఈ విషయాన్ని తెలియజేస్తూ గుంటూరుజిల్లా కలెక్టరుకు మహజరు సమర్పించారు. ఈ మహజరు కాపీలను ముఖ్యమంత్రికీ, శాసన సభా ప్రతిపక్ష నాయకునికీ కూడా పంపారు.

భాషా సమస్యను పునః పరిశీలించాలట

వంగీయ భాషా పరిషత్తు డిమాండు

కలకత్తా, ఫిబ్రవరి 11

"అఖిలభారత భాషగా హిందీని రుద్దడానికైతే భారత ప్రభుత్వం పాగిస్తున్న పద్ధతులకు' వంగీయ సాహిత్య పరిషత్తు గట్టిగా అసమ్మతి తెలుపుతూ తీర్మానించింది.

హిందీ అభివృద్ధికి ప్రభారానికి లక్షలూ కోటూ వ్యయపరచే నిర్ణయానికి కూడా పరిషత్తు అసమ్మతి తెలిపింది

భారతదేశం బహు క్లిష్టదశలో వున్నప్పుడు బయటినుంచి ప్రమాదము, ఆహార సంక్షోభము మొదలగునవి పీడిస్తున్న సమయంలో "హిందీ భాష ప్రచారానికి అన్యాయంగా, అర్థంలేకుండా పెద్దగా వ్యయం చేస్తున్నారు," అని తీర్మానం పేర్కొంది

ప్రజాతంత్ర రాజ్యాంగం యొక్క స్వభావానికే భిన్నంగా అధికార భాషను రుద్దడ జరిగింది గనక అఖిలభారత అధికారభాష విషయమై పునః పరిశీలన చేయ్యాలని పరిషత్తు కోరింది.

బెంగాల్ రాష్ట్ర పరిపాలన వ్యవహారాలన్నింట్లో బెంగాలీభాషనే ఉపయోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని పరిషత్తు అభినందించింది. ఇతరరాష్ట్రాలు అధికారికంగానూ, అనధికారికంగానూ హిందీ భాషకు వచ్చిన వ్యవహారాల నిర్వహణకు హిందీ భాషను ప్రారంభించవలదని పరిషత్తు కోరింది.

దర్భాన్ రామకృష్ణ మఠాధిపతి హత్య

దర్భాన్ ఫిబ్రవరి 11

దక్షిణాఫ్రికాలో భారతీయ రామకృష్ణ కేంద్ర వ్యవస్థాపకులూ, ముఖ్యకార్యకర్త అయిన స్వామి నిశ్చలానంద శరీరం ఇక్కడొక నదిలోతేలుతూ కనుగొనబడింది అయన గొంతుకుకు ఒక గుడ్డ గట్టిగా బిగించివేయబడి వుంది.

ఆయన ప్రతిసంవత్సరమూ లాగే ఈ ఏడాదికూడా డ్యానంలో అయిదురోజులు గడపడానికి నిన్నరాత్రే నదిమీదున్నవున్న గుహలో ప్రవేశించారు నేటి వుదయం ఆయన శవం నదిలోని రెల్లుదుబ్బుల మధ్య తేలుతూ కనిపించింది

ఆయనవున్న గుహలో విలువైన వస్తువులన్నీ చిందరవందరగావుండి మర్డరు జరిగినట్లు చూపుతున్నాయి

స్వామి నిశ్చలానంద పూర్వాశ్రమంలో ఒక దుకాణంలో గుమాస్తాగా ఉండేవారు. స్వామి వివేకానందుడు తత్త్వశాస్త్రాధ్యయనం చేయడానికి భారతదేశం వచ్చి వెళ్ళిన తరవాత దర్భాన్‌లో రామకృష్ణ మఠం ప్రారంభించారు

బోర్గిబాతో యుగోస్లావ్ విదేశాంగమంత్రి భేటీ

ట్యునీస్, ఫిబ్రవరి 11

యుగోస్లావ్ విదేశాంగమంత్రి కోచా పోపోవిక్ ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబాతో తన నివాసగృహంలో కలుసుకొని సంభాషించారు. ఇంకా కొంతమంది కేబినెట్ మంత్రులను కూడా కలుసుకొని సంభాషించారు. వర్తమాన దేశాలు గురించి బహుకాలమనిశ్చయిస్తున్నవు గురించి వీరు మాట్లాడినట్లు తెలుస్తున్నది. రేపు యుగోస్లావ్ విదేశాంగమంత్రి అల్జీర్సు పోయే లోపల ట్యునీషియా-యుగోస్లావ్ ప్రభుత్వాల సంయుక్త ప్రకటన వెలువడ వచ్చునని గూడా తెలుస్తున్నది.

కైరో-తూ॥ జర్మనీల మధ్య వైమానిక ఒప్పందం

కైరో, ఫిబ్రవరి 11

కైరో-కూర్చుబెర్లిన్ మధ్య జరిగిన ఒక వైమానిక ఒప్పందానికి యీరోజు సంతకాలు జరిగాయి. రెండు మాసాలలో ఈ ఉభయ దేశాలమధ్య ప్రతిరోజూ విమాన ప్రయాణాలు జరుగుతుంటాయి.

అమెరికా చర్యలు చాల ప్రమాదకరం

బ్రిటన్‌లోని సోవియట్ రాయబారి ఖండన

లండన్, ఫిబ్రవరి 11

ఉత్తరవియత్నాంపై అమెరికా విమాన దాడులు చాల తీవ్రమైన విషయమని బ్రిటన్‌లోని సోవియటురాయబారి అలెగ్జాండర్ సోల్డటోవ్, నేడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో విమర్శించాడు

'ఈదాడులు అంతర్జాతీయ న్యాయాచారాల ఉల్లంఘన అని అందించాడు.

'సోవియట్ - అమెరికా సంబంధాలకు సంబంధించినంతవరకు ఇవి చాల తీవ్రమయిన విషయం, ఎందువల్లనంటే, ఈ సంబంధాలు ఇటీవల కొంత మెరుగయిన విషయం మీకు తెలుసు' అని ఆయన అన్నారు.

టూన్ వ్యాఖ్య

వియత్నామ్‌లో తాము అనుసరిస్తున్న విధానం చాల ప్రమాదకరమైన పరిణామాలు దారి తీయగలదన్న విషయాన్ని గ్రహించాలనే ఉద్దేశం అమెరికా ప్రభుత్వానికి లేనట్లున్నదనీ సోవియట్ అధికార వార్తాసంస్థ 'టాస్' నేడు వ్యాఖ్యానించింది.

'వియత్నాంపై దాడులను తీవ్రం చేస్తూ అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అమెరికా పైనికాక, దక్షిణ వియత్నాంలోని అమెరికా రాయబారి జనరల్ టేలర్, అమెరికా కిడుబొమ్మ జాన్‌సన్ కలిసి నిర్ణయించింది' అని టాస్ వ్యాఖ్యాత వ్రాసి పార్కొన్నాడు తెలిపాడు

"సోవియట్ యూనియన్, సోషలిస్టుశిబిరం దేశాలన్నీ, అభివృద్ధి కాముక ప్రజాస్వామ్యవాదులు ఉత్తర వియత్నామ్‌ను బలపరుస్తున్నాయి. ఈ సంఘీభావాన్ని భగ్నంచేయగల శక్తి ఏదీలేదు' అని ఆయన రాశాడు

జాన్ విలేకరి ప్రత్యక్షకథనం

మాస్కో, ఫిబ్రవరి 11

ఉత్తర వియత్నామ్‌లోని డాంగ్ హోయ్ నగరంపై అమెరికా జరిపిన విమానదాడులను ఒక పైనిక కందకంలోంచి ప్రత్యక్షంగాచూచిన ఒక విలేకరి, ఆ వివరాలను తెలియజేశారని 'టాస్' ప్రకటించింది.

స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం సరిగ్గా ఒంటిగంటకు ఈ దాడి ప్రారంభమయిందనీ, అమెరికా ఎమానాలు ఒక గుంపుగా వచ్చాయనీ ఆ విలేకరి తెలిపాడు. అవి కనబడగానే విమానవిధ్వంసక పిరంగులు మోగారనీ, అయినా యన్నాడు.

బాంబుల పరిధంగా నగరం ఉత్తర - దక్షిణ శివారులోనున్నట్లు పొగ ఆకాశం ఎత్తున లేచిందన్నాడు వియత్నామ్‌లోని అంతర్జాతీయ తనిఖీసంఘం కార్యాలయాలున్న ప్రాంతం పైకికూడా అమెరికా విమానాలు మరణపాకులను ప్రయోగించాయనీ నదిలోని జాలరి పడవలనుకూడా విడిచిపెట్టలేదనీ వివరించాడు

ఈ దాడి రెండుగంటలకుపైగా సాగింది చాలసేపటి తరవాతనూ గాయపడడమూ జరిగిందనీ, పసిపిల్లలుకూడా నిహతులయారనీ తెలిపాడు!

అయితే విమానాలు కూలిపోవడమూ ఒక అమెరికన్ పైలట్‌ను బైటికి కొనడమూ తాను చూచానని కూడా రాశాడు

సమీప ప్రాంతంపైనే పరిగి కాల్పులు జరిపిన అమెరికా యుద్ధనౌకలు కూడా ఈ నగరంపై కాల్పులు జరపవచ్చునని హెచ్చరిక జరిగిందని అయన తెలిపాడు.

ఈవార్త వినుపిస్తున్న సమయంలో అమెరికా విమానాలు తిరిగి - ఈ రోజు రెండవ సారి - నగరంపైకి వచ్చాయని రాశాడు.

ఉత్తరవియత్నామ్ ఫిర్యాదు

ఉత్తర యత్నామ్ సమీపంలోని చైనా సముద్రానికి అమెరికా తన సప్తమ నౌకాదళ నౌకలను పంపడం కవ్వింపు చర్యలని ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం అంతర్జాతీయ తనిఖీ సంఘానికి ఫిర్యాదు చేసిందని హనోయ్‌వార్త తెలిపింది నిర్ణయాలను అమెరికా తక్షణ వెనక్కి తీసుకోవాలని, అగ్నేయాసియా అంతటా శాంతికి అత్యంత ప్రమాదకరమయిన అపిర్యాదులోపేర్కొన్నారు.

ఖైదీగా చిక్కిన అమెరికా వైమానికుడు

నేటి అమెరికా విమానదాడి సందర్భంలో ఉత్తర వియత్నామ్ వారికి ఖైదీగా చిక్కిన అమెరికా వైమానికుని పేరు రాండ్రు పుమేకర్ అని వియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

యూథాంట్ పరిశీలన

వియత్నాం పరిస్థితిని బరాన ప్రధాన కార్యదర్శి యూథాంట్ చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారనీ అయితే తా నేమిచేయాలో యింకా నిర్ణయించుకోలేదనీ బరాన అధికారి ఒకరు తెలిపారు. ఈ విషయాన్ని దర్యాప్తుచేయడానికి భద్రతాసంఘం సమావేశం కావాలని అమెరికా గాని, సోవియట్‌గాని ఇంతవరకు కోరలేదు.

మాన్స్‌ఫీల్డ్ విజ్ఞప్తి

వియత్నామ్ రంగంలోనూ ఆగ్నేయాసియా అంతటా శాంతిని తిరిగి నెలకొల్పేందుకు సోవియట్, బ్రిటన్లు తమ జెనీవా సమావేశ సహాధ్యక్షత్వ దర్యతను తిరిగి నెరవేర్చవలసిందిగా అమెరికా సెనేట్ నాయకుడు మైక్ మాన్స్‌ఫీల్డ్ నేడొక విజ్ఞప్తి ప్రకటించాడు.

ఈ నెల 9 వ తేదీని రాజమండ్రిమండి మద్రాసు మెయిల్‌లో వెళ్ళుచున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారిని నిడదవోలు రైల్వేస్టేషనులో వర్తమాన కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి. వి. రత్నంగారు కల్సుకొని ఐదవ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్నంలో నెలకొల్పుటకు ఆంధ్రప్రభుత్వం గట్టి కృషి చేయవలసిందిగా కోరారు.

"అమెరికా దురాక్రమణ చర్యలను ఆపివేయాలి"

వియత్నాం సమస్యపై సోవియట్ వర్గాల వెల్లడి

మాస్కో, ఫిబ్రవరి 11

వియత్నాంపై అమెరికా దురాక్రమణ చర్యలు మానుకొంటేనే ఆ సమస్యా పరిష్కారానికి అమెరికా, సోవియట్ దేశాలమధ్య సంధానము జరుగగలవని సోవియట్ వర్గాలు అనుకొంటున్నాయి. ఈ సమస్యా పరిష్కారానికి జాన్‌సన్ కొనిగిన్ మధ్య సంధాన లక్ష్యం భారత ప్రధానిశాస్త్రి చేసిన ప్రకటన వలన గా సోవియట్‌లో యీ భావం బయలుదేరి దని తెలుస్తున్నది వియత్నాం సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి ఎల్లవేళలా సోవియట్ సిద్ధంగా వుంటుందని సోవియట్ అధికారులు ఆదివారం ప్రకటించారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా నష్టాలు

వాషింగ్టన్ ఫిబ్రవరి 11

1961 జనవరి 1 వ తేదీనుంచి 1965 ఫిబ్రవరి 8 వరకూ వియత్నామ్ పోరాటాలలో 267 మంది అమెరికా పైనికులు మరణించారని అమెరికన్ యుద్ధకార్యాలయం ప్రకటించింది.

వీరుగాక 12 మంది అదృశ్యులయ్యారు పోయారు.

చనిపోయినవారిలో 117 మంది భూతల పోరాటాలలోనూ, 150 మంది విమానాలూ, హెలికాప్టర్లు కూల్చివేయబడంచేతనూ మరణించారని ఆ ప్రకటన తెలిపింది.

దూక్ ఫాంగ్ పునరాక్రమణ

సైగాన్, ఫిబ్రవరి 11

నిన్న వియత్నాంగ్ గెరిల్లాలు ఆక్రమించుకొన్న దూక్ ఫాంగ్ కేంద్రాన్ని దక్షిణ వియత్నాం సైనికులు పునరాక్రమించుకొన్నారు. గెరిలాలు ఆ ఎత్తాన్ని అతక్షణమే వదిలివెళ్ళి పోవడంచేత అక్కడ ప్రతిఘటన ఏమీ లేక పోయింది.

రాజస్థాన్‌లో తీవ్రమౌతున్న ఆహార పరిస్థితి

జయపూర్, ఫిబ్రవరి 10

రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం. కేంద్రప్రభుత్వమూ గూడా తీసుకున్న చర్యల వలన మేమీ కానరావడంలేదు. నిలవలు, ప్రభుత్వ దుకాణాల్లో తిండిగింజల సరఫరా పరిస్థితి అస్తవ్యస్తంగావేవుంది. పరిస్థితి అస్థిరంగావుంది ధరల పెరుగుదలకు అంతూపంతూ లేకుండావుంది అని ఐ.పి.ఐ విలేకరి యీవారం తెలియజేశారు.

తిండిగింజల దుకాణాల్లో సరుకు సరిపడా లేదు. ఉన్నంతలో నర్దుకోక చేపడేమీలేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ వుంది.

ముందేమో ప్రభుత్వం ఈ దుకాణాల్లో తలసరి వారానికి 3½ కిలోల గోధుమ యిస్తారని నిర్ణయించి తీ ఈ దరిమిలా జయపూర్‌లో యీ మొత్తాన్ని 2½ కిలోలకు తగ్గించారు. కొన్నిచోట్ల ఒక కిలోకుమించి యివ్వడమే లేదు.

ప్రజల ఆందోళన ముమ్మరం కావడంతో స్థానికాధికారులు పైవారికి గోధుమకోటా పెంచమని రాశారు. ఏకాదాత జయపూర్‌లో సహా అన్నిచోట్లాయిప్పుడు వారానికి రెండు కిలోలచొప్పున మాత్రం యిస్తున్నారు.

ఈ పరిస్థితి ప్రజల్లో తీవ్రమైన నందలనం కలిస్తున్నది. ప్రజలు తిండిగింజల దుకాణాలకు పరుగులు తీస్తున్నారు.

పట్టణ మధ్య తరగతి కుటుంబాలవారు గూడా నెలలో అధికభాగం గోధుమ ఇచ్చు సజ్జ మొదలైన తృణధాన్యాలు తింటున్నారు

ఈ రాష్ట్రి గ్రామీణ ప్రాంతాల్లో గూడా గోధుమలే ప్రధాన ఆహారంకాగా అక్కడ కూడా పరిస్థితి చాలా కటకటగా వుంది.

అల్వార్, భరత్‌పూర్ ప్రాంతాల్లో గ్రామీణ ప్రజలు దుకాణాలకోసం ఆందోళన చేస్తున్నారు.

తమ రాష్ట్రానికి దిగుమతి గోధుమ కోటాను కేంద్రం 50 వేల టన్నులనుంచి ఒకేసారి 15 వేలకు తగ్గించడ తో పరిస్థితి అంతా తారుమారైందని వారంటున్నారు

కేంద్ర ఆహారమంత్రి జగజీవన్ రామ్‌తో, స్థానిక నిలవలను పట్టుకొనేటందుకు గట్టిగా ప్రయత్నిందమని అయన స్థానిక కాంగ్రెసు వాదులకూ, రాష్ట్ర అధికారులకూ సలహా యిచ్చారు.

అయితే, వీటన్నంటి గోధుమ కోటాను వగానికి సగం (25 వేల టన్నులకు) పెంచేలా చూస్తానని మాత్రం అయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం యీ మాత్రం చేసినా, రాష్ట్రంలో ఆహార పరిస్థితి చేయంత మెరుగవదు రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిల్వలను వెలికితీసేందుకు గట్టి దర్యలు తీసుకోవాలి.

గోధుమ పంట చాలాభాగం గ్రామాలలో నిలవవుంది. పట్టణాలలోని బడావ్యాపారస్తులు దానినంతా కొని సంపన్న రైతులవద్ద నిలవబోసి వుంచారు.

లంచగొండితనం జాతిమొత్తానికి నష్టం

నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

లంచగొండితనానికి వ్యతిరేక దర్యలు జరిపి తుడుకు, వ్యక్తి మొత్తానికి సంబంధించిన విషయాలను భంగం కలగకుండా చూడాలని ఆ దేశాలు యివ్వబడ్డాయనీ భారత ప్రధాన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోమ్ మంత్రి జి యల్. నందా అన్నారు. అనధికారంగా వచ్చే ఫిర్యాదుల ఆధారంగా యెటువంటి దర్యలు తీసుకోవద్దని గూడా ఆ దేశాలు యిచ్చారని ఆయన అన్నాడు.

ఈ దర్యలు వలితంగా హోంమంత్రి విదానాన్ని, పొందారా లేక తెలివిగల వారయ్యారా అన్న విలేకరి ప్రశ్నకు సమాధానం చెబుతూ 'నిజానం-తెలివి' రెండూ కాను పొందాడని సమాధానం చెబుతూ యీ విషయంలోను గట్టిగా పనిచేస్తానని, లంచగొండితనం, జాతికి మొత్తానికి నష్టం గనుక జాగ్రత్తగా మసలుకోమనీ అయన అన్నాడు ఈ సందర్భంలో తరళిలు తీసుకోబడిన వారు యీ సమస్యను ఒప్పుకోరనీ, అయినా గట్టిగా కృషి చేయవలసిన బాధ్యత వుందనీ అయన అన్నాడు.

అణ్వస్త్ర వ్యతిరేక, శాంతి విధానాలకు బలం చేకూర్చే ఉద్యమం : సాగించేందుకు శాంతి సంఘాల నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

భారతప్రభుత్వ శాంతి విధానాన్ని అణ్వాయుధ వ్యతిరేకవిధానాన్ని బలపరిచే నిమిత్తం ప్రజల మద్దతును అందరుదండలను పొందడానికి, రాజధానిలోని అనేక శాంతిసంఘాలు సంయుక్తంగా ఒకకార్యక్రమాన్ని నిర్వర్తించ దలచుకొన్నాయి

ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి, ప్రేడ్ యూనియన్ కార్మికులు, కిసాన్‌సభ కార్మికులు సంతకాలు, యువక సంస్థలు మరి కొన్ని సేకరించి అణ్వాయుధ పోటీలో పాల్గొనని ప్రభుత్వాలకు అందచేస్తారు. ఈ ప్రభుత్వాలు సమావేశమయి సంపూర్ణంగా అణ్వాయుధాలనుసేధించాలను, అణ్వాయుధ పాటుపరీక్షలను ఆపివేయాలనీ, కోటిదాన్ని గురించి నిర్ణయిస్తాయి.

ఈ కార్యక్రమం నిర్వహించే సంస్థలో గాంధీ శాంతిసంఘం, అఖిలభారత శాంతి సంఘం, అఖిల భారత పార్లమెంటు సభ్యుల శాంతి సంఘం, భారత ఆఫ్రో-ఆసియా ఏషియా ఎమిటి బెట్రాండ్‌రస్సెల్ శాంతి సంఘం, ప్రపంచ శాంతి, అంతర్జాతీయ సహకార సంఘం వుంటాయి.

ఈసంస్థల సూపాయిదాను ఈరోజుపత్రికా విలేకరులకు అందజేశారు. ఈ సూపాయిదాను బహిరంగ సభల్లో, ప్రజలకు నివేదించి వారి ఆదరదండలను పొందుతారు.

రాష్ట్ర, జిల్లా, స్థానాలలో మహా సభలను యేర్పాటు చేసి, జరుగవలసిన కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు. పోలీల ద్వారా, చిత్రలేఖనం ద్వారా అణ్వాయుధాల వల్ల జరిగే నష్టాలను గూడ ప్రజలకు తెలియ చేస్తారు.

దాదాపు 7 లక్షల రూపాయల గుప్తధనం

వారణాసి, ఫిబ్రవరి 11

నెలకున్నర లక్షల రూపాయలు విలువచేసే బంగారం, బంగారు ఆభరణాలు యిక్కడవున్న వ్యాపారుని వద్ద కష్టమ్సు అధికారులు సోదా చేయగా దొరికాయి. ఈ అధికారుల ప్రకారం ప్రత్యేక గదులు, కాలలు చిత్రింత బడివున్న పత్రం దొరికిందని తెలిసింది,

ఎంతమందిని అరెస్టుచేసినదీ తెలియలేదు. ఇన్‌కమ్‌టాక్సు రిపార్టుమెంటువారు చేసిన ఇంకొక సోదా ప్రకారం వేరొక వ్యాపారుని వద్ద లక్ష రూపాయలు విలువచేసే వెండి ముక్కలు బయటపడినాయి. ఈ ధనం గుప్తపరచినో, కాదో యింతవరకు తెలియలేదని గూడా ఈ అధికారులు తెలియజేశారు. ఇంకొక నల్లధన వ్యాపారస్తులను సోదాచేయగా దొంగహుండీలు, కోటి రూపాయల విలువచేసే వెండి వస్తువులు పట్టుబడ్డాయి. రేపు వీటన్నిటిని పరిశీలన జరుపుతారని ఆ అధికారులు అంటున్నారు.

భారత పాకిస్తాన్ హోంమంత్రుల సమావేశం ఎప్పుడు జరిగేదీ తెలియదని శ్రీ నందా అన్నాడు.

* * *

బహుళ నియంత్రణ జరక్కపోతే ప్రజలు ఆకలితో మాడి చావడం తప్పదని బరాన ఆహార వ్యవసాయ సంహార్యశాఖ డాక్టర్ టి.ఆర్. సేన్ అన్నాడు.

జీవిత బీమా పట్టాదారులకు

ప్రయోజనం పొందేవారిని నియమించారా ?

ప్రయోజనం పొందేవారి పేరును పట్టాపేజీ ఆధారాలి. లేకపోతే, హక్కుదారులు జరుగుతేనే కాని మీ బీమా క్లెయిము చెల్లించబడదు మీ జీవిత బీమా పట్టా పరీక్షించండి. మీ ప్రయోజనం పొందేవారి పేరు లేకపోతే, నామినేషను లేదా ఎస్సైన్‌మెంటు ఫారం కోసం వెంటనే జీవిత బీమా కార్పొరేషనుకు వ్రాయండి. సకాలంలో మీ ప్రీమియములను చెల్లించుట గుర్తుంచుకోండి!

ప్రయోజనం పొందేవారిని నియోగించక పోవడంవల్ల, 1964 మార్చి 31తో అంతమైన సంవత్సరంలో 4 400 క్లెయిములు, అనగా రూ॥ వున్న మరణ క్లెయిములలో 16 శాతం, చెల్లించలేదు.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP LIC-AS-19

మాన్స్‌ఫీల్డ్ కండ బలంగల టైర్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ఆల్ స్టీల్ టైరు మంచి పిక్కు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం గట్టితనం కండబలం! మాన్స్‌ఫీల్డ్ కొనండి—కండబలం గల టైర్. □ ప్రతి మాన్స్‌ఫీల్డ్ టైరు ప్రత్యేక శ్రద్ధ కలిగిన జరుగుతుంది ప్రమాణమును చేరిన యంత్రపు వల్లను అధిక కోరికవల్లను అధిక బలము అధిక భద్రత అధిక మైళ్ల నడక ఎక్కువకాలపు రీసైకిల్ చేయు అవుతుంది, అధిక బలమును మోసే శక్తి సమకూర్చబడుతున్నది

మాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు ప్రజలకు 'మల్టి మైలేజ్', సైడ్ వాల్, కార్లకు, ట్రక్ (లారీ), జీపులకు మాన్స్‌ఫీల్డ్‌కు మరియు స్కూటర్ టైర్లకు కూడా టైర్లు గలవు

ప్రత్యేకంగా రీసోర్స్ చేయబడిన షోల్డర్ అత్యధిక భద్రత దీర్ఘకాల మన్నిక కోసం ప్రతి మాన్స్‌ఫీల్డ్ టైరు కన్ను నిర్మాణం మందంగా తయారవడం గ్యారంటీ ఇవ్వబడినది

మాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు ఎస్ ఎ వారి సహకారంతో మద్రాసు రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మించబడినది

ఆ సంవత్సరముల ఫైర్ అల్లాగా అనుభవం గల సంస్థ

MRF

విశాలాంధ్ర పత్రిక సమితి త